# ప్రభాత సమాచారం

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

https: epaper.
prabhathasamacharam.com

■ గురువారం | 13 మార్చి 2025 | ■ 11 పేజీలు


దివ్యాంగుల జీవితాల
## మెరుగుకు ప్రభుత్వం చేయూత

■ దివ్యాంగులను చిన్నచూపు చూడొద్దు
■ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్..




ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. గడిచిన నాలుగేళ్లలో ఎప్పుడూ లేని స్థాయిలో నీటి వనరులు అధఃపాతాళానికి పడిపోయాయి. గతేడాది ఈ సమయంలో మంచిర్యాల జిల్లాలో 6.26 అడుగుల నీటిమట్టం ఉంటే.. ఇప్పుడు 6.63 మీటర్ల లోతులో ఉన్నాయి. ఆదిలాబాద్ జిల్లాలో గతేడాది 7.40 మీటర్ల నీరు ఉండగా ఈ ఏడాది 8.54 మీటర్లకు చేరాయి. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో గతేడాది 7.13 మీటర్లు ఉండగా.. ప్రస్తుతం 7.35 మీటర్లు, నిర్మల్ జిల్లాలో గతేడాది 7.87 మీటర్ల లోతులో నీరుండగా ఈ ఏడాది 9.07 మీటర్లకు నీటిమట్టం పడిపోయింది. వేసవి ప్రారంభానికి ముందే ఈ పరిస్థితి ఉంటే ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితి మరింత దారుణంగా మారొచ్చని అధికారులు అంటున్నారు. ఆదిలాబాద్ జిల్లా సాత్నాల, నిర్మల్ జిల్లాలో గడ్డెన్న వాగు, కడెం ప్రాజెక్ట్‌లతోపాటు మంచిర్యాల శివారు పెద్దపల్లి జిల్లా పరిధిలోకి వచ్చే ఎల్లంపల్లి, ఆసిపాబాద్ జిల్లాలోని కుమ్రం భీం ప్రాజెక్ట్‌లోకి భారీగా నీరు చేరింది. అటు ప్రాజెక్టుల్లో నీరు దగ్గరపడడం, ఇటు చెరువులు ఎండిపోవడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి.

■ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పడిపోయిన నీటిమట్టాలు
■ ఎండాకాలం ప్రారంభానికి ముందే ఆందోళనకర పరిస్థితి
■ గతేడాదితో పోలిస్తే ఈసారి భారీగా పడిపోయిన భూగర్భ జలాలు
■ చెరువుల్లో నీరు లేక, బోర్లపై ఆధారపడుతున్న రైతన్నలు
■ పంటలకు సరిపడా తడులు అందించలేక సతమతం
■ మారుమూల గ్రామాల్లో తాగునీటి ఎద్దడి ■ నీటి కోసం మైళ్ల దూరం నడక..




## అధికారులూ.. మేల్కొండి..!

# జనాల ఘోష

## గట్లపై నడుస్తూ.. పంటలను పరిశీలిస్తూ

■ పంటలకు సక్రమంగా విద్యుత్ సరఫరా చేయాలి
■ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
■ అడ్డగుట్ట, హస్నాపూర్‌లో సబ్ స్టేషన్ల పరిశీలన
■ ఎండిపోతున్నాయని కలెక్టర్‌కు మొరపెట్టుకున్న రైతులు




వేసవిలో సాగు చేస్తున్న రైతుల పంటలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కరెంట్ సరఫరా చేయాలని కలెక్టర్ రాజార్షి షా అధికారులను ఆదేశించారు. బుధవారం ఆదిలాబాద్ రూరల్, తాంసి మండలంలోని పలు గ్రామాల్లో పంటలను పరిశీలిస్తూ రైతుల బాధలను తెలుసుకున్నారు. రూరల్ మండలం అడ్డగుట్టలో పంప్ హౌస్, తాంసి లోని 33/11 కేవీ సబ్ స్టేషన్, హస్నాపూర్‌లో జొన్న పంటను కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ సరఫరాలో నాణ్యత, అంతరాయం వివరాలు తెలుసుకున్నారు.




■ అప్పుడే భానుడి భగభగలు
■ జిల్లాలో పెరుగుతున్న పగటి ఉష్ణోగ్రతలు..
■ మొదలైన ఉక్కపోత
■ తాగు నీటికి దాహంతో అల్లాడుతున్న మూగజీవాలు
■ బేలలో బుధవారం 39.9 డిగ్రీలుగా నమోదు

ఎండలు ముదురుతున్నాయి. మార్చిలోనే భానుడు తన ప్రతాపం చూపుతున్నాడు. ఉక్కపోత షురూ కావడంతో జనం ఇబ్బందులకు గురవుతున్నారు. ఉదయం 11 దా టిందంటే ఎండ తీవ్రత తట్టుకోలేక పోతున్నారు. పగ టి ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ప్రస్తుతం జిల్లాలో 40 డిగ్రీలకు చేరువైంది. బేల మండలంలో బుధవారం 39.9 డిగ్రీలుగా నమోదైంది.




అసాంఘీక కార్యకలాపాలను
# రూపుమాపాలి

■ ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ ■ విధుల్లో అప్రమత్తంగా ఉండాలి
■ జైనథ్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ..
■ సరిహద్దులోని పిప్పర్‌వాడ, పెన్‌గంగా, బోరజ్ చెక్‌పోస్టుల పరిశీలన
■ జైనథ్ లక్ష్మీనారాయణ ఆలయంలో ప్రత్యేక పూజలు

విధి నిర్వహణలో ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. జైనథ్ పోలీస్ స్టేషన్‌ను బుధవారం తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలోకి వచ్చే గ్రామాలు, మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న స్టేషన్ల వివరాలు, నమోదవుతున్న కేసుల వివరాలపై ఆరా తీశారు. స్టేషన్ ఆవరణలో మొక్క నాటారు. సరిహద్దులో మహారాష్ట్ర ఉన్నందున ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావివ్వకుండా నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. అనంతరం జైనథ్ లక్ష్మీనారాయణ స్వామి ఆలయాన్ని సందర్శించారు. పిప్పర్‌వాడ టోల్ ప్లాజా, పెన్‌గంగ సరిహద్దు, భోరజ్ చెక్ పోస్టును ఎస్పీ పరిశీలించారు.

ఖానాపూర్ మార్కెట్ కమిటీ
## పాలక మండలి నియామకం

■ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పడిగేల భూమన్న
■ వైస్ చైర్మన్‌గా అబ్దుల్ మజీద్‌ను నియమిస్తూ ఉత్వర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం..





వివరాలు 11 లో

సిరిచెల్మ అటవీ ప్రాంతంలో భారీగా..
## టేకు చెట్లు నరికివేత



సిరిచెల్మ అటవీ ప్రాంతంలోని ఫకీర్పేట్ బీట్‌లో టేకు చెట్లు స్మగ్లర్ల చేతిలో నరికివేతకు గురవుతున్నాయి. టేకుచెట్లను నరికి సైజులుగా మార్చి బైక్‌లపై తరలిస్తున్నట్లు తెలుస్తోంది.

-వివరాలు6లో



# గట్లపై నడుస్తూ.. పంటలను పరిశీలిస్తూ..

- రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కరెంట్ సరఫరా చేయాలని అధికారులకు కలెక్టర్ రాజర్షి షా ఆదేశం
- రైతులు సాగు చేస్తున్న జొన్న పంటను కలెక్టర్ పరిశీలించిన కలెక్టర్
- సాగు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని కలెక్టర్‌కు మొరపెట్టుకున్న రైతులు





**ఆదిలాబాద్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
ప్రస్తుత వేసవిలో రబీ సాగు చేస్తున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కరెంట్ సరఫరా చేయాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా అధికారులను ఆదేశించారు. కరెంటు వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల, రైతుల అవసరాల దృష్ట్యా ట్రాన్స్‌కో అధికారులతో బుధవారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని అడ్డగుట్టలో పంప్ హౌస్, తాంసి మండలంలోని 33/11కేవీ సబ్ స్టేషన్, హాస్నాపూర్‌లోని జొన్న పంటను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కన్‌స్ట్రక్షన్ సీఈ జేఆర్ చవాన్, డీఈ హరికృష్ణలను సబ్‌స్టేషన్‌పైన విద్యుత్ భారం, విద్యుత్ సరఫరాలో నాణ్యత, అంతరాయల గురించి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా రాబోయే రోజుల్లో గృహ, వ్యవసాయ కనెక్షన్లకు నాణ్యమైన విద్యుత్ అందించాలని సూచించారు. రైతులు సాగు చేస్తున్న జొన్న పంటను కలెక్టర్ పరిశీలించి పంటలకు సాగు నీరు అందక ఎండిపోతున్న తీరును చూశారు. సాగు నీటి ఎద్దడి కారణంగా పంటల స్థితిగతులను రైతుల అభిప్రాయాలను తెలుసుకొనేందుకు తాంసీ మండలంలో క్షేత్ర సందర్శన చేసినట్టు చెప్పారు. హాస్నపూర్ గ్రామానికి చెందిన దర్శనాల రవి కిరణ్ సాగు చేస్తున్న సుమారు 5ఎకరాల జొన్న, అర ఎకరంలో కూరగాయల పంటలను పరిశీలించారు. బోరు బావి ద్వారా సాగు చేస్తున్న ఈ జొన్న పంటలో నీటి ఎద్దడి కారణంగా కొంత పంట ఎండి పోయిందని కలెక్టర్‌కు రైతు వివరించారు. కరెంటు కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్తును రైతులకు అందజేయాలని ట్రాన్స్ కో ఏఈని కలెక్టర్ ఆదేశించారు. ట్రాన్స్‌కో ఎస్ఈ చౌహాన్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, తహసీల్దార్ ఉన్నారు.

## నిరుద్యోగ అభ్యర్థులకు శిక్షణ

**మంచిర్యాల, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని డిగ్రీ ఉత్తీర్ణులైన వెనుకబడిన తరగతుల అభ్యర్థులకు బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్‌లో ఉచిత శిక్షణ అందించి ఉద్యోగ అవకాశం కల్పించేందుకు అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం నాయక్, ఆదిలాబాద్ బి.సి. స్టడీ సర్కిల్ సంచాలకులు జి.ప్రవీణ్ కుమార్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ -హైదరాబాద్ ద్వారా ఒక నెల నాన్ రెసిడెన్షియల్ ఫ్రీ ట్రైనింగ్ నిర్వహించడం జరుగుతుందని, శిక్షణ పూర్తి అయిన తరువాత ప్రైవేట్ బ్యాంక్ లలో ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. డిగ్రీ పూర్తయి 26 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న అభ్యర్థులు ఈ నెల 15 నుండి ఏప్రిల్ 8వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో www.tgbcstudycircle.cgg.gov.in వెబ్సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ / దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన అభ్యర్థులకు ఏప్రిల్ 12వ తేదీన ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ఉమ్మడి జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థుల తల్లిదండ్రుల ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల రూపాయల లోపు ఉండాలని, ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్ట్లో వచ్చిన మార్కుల ఆధారంగా 30 మంది అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. వివరాలకు 08732-221280 నంబర్లో సంప్రదించవచ్చని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## శాంతిఖని లాంగ్ వాల్ ప్రాజెక్టును నిలిపి వేయాలి

**పొల్యూషన్ బోర్డు అధికారిని కలిసిన నిర్వాసితులు**



**బెల్లంపల్లి, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
శాంతి ఖని గని లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ఏర్పాటుతో వ్యవసాయ భూములను కోల్పోతున్న నిర్వాసిత గ్రామాలైన బెల్లంపల్లి మండలంలోని లింగాపూర్, పెర్కపల్లి, గురిజాల, బట్వాన్పల్లి గ్రామాల ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి వేలాది మంది జీవిస్తున్నారని లాంగ్‌వాల్ ప్రాజెక్టు ఏర్పాటుతో భూగర్భ జలాలు అడుగంటి రైతాంగం దిక్కుతోచని పరిస్థితి ఏర్పాటు ఉందని నిర్వాసితులు నిజామాబాద్‌లోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారి లక్ష్మి ప్రసాద్‌ను కలిసి బుధవారంనాడు విన్నవించారు. శాంతిఖని లాంగ్ వాల్ ప్రాజెక్టు ద్వారా ప్రభావిత గ్రామాల్లో జరుగుతున్న కాలుష్యాలను, నష్టాలను వివరించి లాంగ్ వాల్ ప్రాజెక్టు ఎక్స్ టెన్షన్ పర్యావరణ అనుమతులను మంజూరు చేయరాదని, ప్రాజెక్టు రద్దు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభావిత గ్రామాల రైతులకు తాగునీరు సాగునీరు ఉండని పరిస్థితి నెలకొందని భూగర్భ జలాలు అడుగంటిపోయాయని మూగజీవాలకు సైతం చెరువులలో నీరు నిలిచే పరిస్థితి లేదని వివరించారు. ఈ కార్యక్రమంలో సింగతి సత్యనారాయణ, రామ గౌని అశోక్ గౌడ్, సింగతి రవి, బాకం సుమన్,గోమాస వినోద్ కుమార్, సదువుల వెంకటరమణ, బుక్య రాజు, బోయిన పల్లి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## తాగు నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

**ముథోల్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
వేసవికాలంలో ప్రజలకు నీటి సమస్యను తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి అన్వర్ అలీ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ముథోల్‌లోని ఎస్సీ కాలనీలో నీటి కనెక్షన్‌ను మినీ వాటర్ ట్యాంక్‌కు ఇవ్వడం జరిగిందన్నారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటికే వార్డుల వారీగా నీటి వృధాను గుర్తించడం జరిగిం దన్నారు. సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు.





## ప్రజలతో మమేకమై సేవ చేయడం పోలీసుల బాధ్యత

**జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**

**జైనూర్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో ప్రతిమ హాస్పిటల్ కరీంనగర్ వారి సహకారంతో ఉచిత మెడికల్ క్యాంపును జైనూర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీసులు ఎల్లపుడూ అందుబాటులో ఉంటారని, జైనూర్ గ్రామీణ ఆదివాసీ ప్రాంత వాసులకు మెరుగైన వైద్య సదుపాయం చాలా సుదూరంగా ఉన్నందున, పేదవారికి వైద్యం అందుబాటులోకి తేవాలని ఉద్దేశంతోనే ప్రతిమ హాస్పిటల్ వారి సహకారంతో బుధవారం ఒక గొప్ప కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలకు విద్య వైద్యం అందుబాటులో ఉంటే ఆ ప్రాంత ప్రజలు అభివృద్ధివైపు అడుగులు వేస్తారని, మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో కార్యక్రమం నిర్వహించామన్నారు. పాఠశాల విద్యార్థులు యువత ప్రభుత్వ హాస్టల్స్‌ను సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని కోరారు. యువత చెడు వ్యసనాలకు లోనూ కాకుండా ఉన్నతంగా చదివి గొప్ప స్థాయికి చేరుకోవాలని పేర్కొన్నారు. ప్రజలు గంజాయి సాగు చేయవద్దని, గంజాయి పంట పండించడం, రవాణా చేయడం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తుల మాయ మాటలు విని మోసపోవద్దని, అపరిచిత వ్యక్తులు అనుమానాస్పద వ్యక్తులు తారాస పడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో లేదా డయల్ 100కు కాల్ చేయాలన్నారు. పేదల వద్దకే వైద్యం అనే అంశంతో జైనూర్‌లో వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. మెడికల్ క్యాంపు లో ప్రతిమ హాస్పిటల్ కరీంనగర్ చెందిన డాక్టర్ కౌశిక్, డా.గీత రెడ్డి, డా.అవినాష్ కుమార్, డా.విశ్వంత్, డా.శ్రావణ్ కుమార్, డా. రవీనా, డా.రోషన్ రాజ్‌లు పాల్గొని 300 మందికి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్, జైనూర్ సీఐ రమేష్, పిఎసిఎస్ చైర్మన్ అను పటేల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, ఎస్ఐలు గంగన్న, రామకృష్ణ, పాల్గొన్నారు.

## గ్రూప్-2 ఫలితాల్లో మనోళ్ల సత్తా







**మంచిర్యాల, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
గ్రూప్-2 ఫలితాల్లో మనోళ్లు సత్తాచాటారు. లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని గంపలపల్లి గ్రామానికి చెందిన కిష్టయ్య-దేవక్క దంపతుల కుమారుడు గొడ్డే టి అశోక్ 7వ ర్యాంక్ సాధించాడు. 2024లో నవంబర్‌లో గ్రూప్-4 ఉద్యోగం సాధించి మంచిర్యాల కలెక్టరేట్‌లో పే అండ్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్‌లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యో గం చేస్తున్న ఈయనకు 2018లోనే ఫారెస్టు బీట్ ఆఫీసర్‌గా, పంచాయతీ కార్యదర్శిగా ఉద్యోగాలు వచ్చాయి. ఇది ఈయనకు వరుసగా నాలుగో ఉద్యోగం. దాదాపు ఏడేళ్లు కష్టపడి గ్రూప్-2 ఉద్యోగం సాధించానని, తన ర్యాంక్‌కు జోన్-1లో డిప్యూటీ తహసీల్దార్ ఉద్యోగం వచ్చే అవకాశముందని అశోక్ తెలిపారు. అశోక్ గ్రూప్-2 సాధించడంపై గ్రామస్తులు, బంధువులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ముచ్చటగా మూడు ఉద్యోగాలు..**
కౌటాల మండలం తలోడి గ్రామానికి చెందిన మండల రాజేశం గౌడ్-తారక్కల(గీత కార్మికుడు) కుమారుడు సాయిరాం గౌడ్ గ్రూప్-2 ఫలితాల్లో 191వ ర్యాంకు సాధించాడు. 2019లో మొదటి ప్రయత్నంలోనే జూనియర్ పంచాయతీ కార్యదర్శిగా ఉద్యోగం సాధించాడు. ప్రస్తుతం బెజ్జూర్ మండలం మొగవెల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నాడు. 2024లో గ్రూప్-4లో రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం రాగా, జాబ్‌కు పోకుండా గ్రూప్-2కు ప్రిపేర్ అవుతూ వచ్చాడు. తాజాగా గ్రూప్-2 ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించాడు. ముచ్చటగా మూడు ఉద్యోగాలు సాధించిన సాయింరాం గౌడ్‌ను తల్లి తండ్రులు, గ్రామస్తులు, తోటి మిత్రులు అభినందించారు.

**సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూనే..**
గ్రూప్-2 ఫలితాల్లో కౌటల మండలం గుడ్లబోరి గ్రామానికి చెందిన కామ్రే భాస్కర్ రాష్ట్ర స్థాయిలో 381.065 మార్కులతో 229 ర్యాంక్ సాధించాడు. వ్యవసాయ కుటుంబానికి చెందిన భాస్కర్ 2016లో సింగరేణి సంస్థలో ఉద్యోగం సాధించారు. ప్రస్తుతం బెల్లంపల్లి ఏరియా స్టోర్స్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు.



# జిల్లాలో అసాంఘీక కార్యకలాపాలను రూపుమాపాలి

■ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ■ విధుల్లో అప్రమత్తంగా ఉండాలి ■ జైనథ్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ
■ పిప్పర్‌వాడ, పెన్‌గంగా, బోరజ్ చెక్‌పోస్టుల పరిశీలన ■ జైనథ్ లక్ష్మీనారాయణ ఆలయంలో ప్రత్యేక పూజలు



**ఆదిలాబాద్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
జైనథ్ పోలీస్ స్టేషన్‌ను ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. వివిధ కేసుల్లో లభ్యమైన వాహనాల పై సిబ్బందిని అడిగి ఆరా తీశారు. స్టేషన్ పరిధిలో వచ్చే గ్రామాలు, మహారాష్ట్ర సరిహద్దుతో ఉన్న పోలీస్ స్టేషన్ల వివరాలు, నమోదయితున్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ రికార్డులు, స్టేషన్ రికార్డులను, లాకప్, రైటర్, సాంకేతిక నిపుణుల కార్యాలయాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేస్తూ బాధితులకు సత్వర న్యాయం చేయాలన్నారు. సరిహద్దు మహారాష్ట్రతో ఉన్నందున ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా పూర్తిగా రూపుమాపే దిశగా నిరంతరం సక్రమంగా విధులు నిర్వహించాలన్నారు. అసాంఘీక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలని ఆదేశించారు. అనంతరం జైనథ్ మండల కేంద్రంలోని అతి పురాతనమైన, ప్రసిద్ధిగాంచిన లక్ష్మీనారాయణ ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎస్పీని మార్కెట్ కమిటీ ఛైర్మన్ అశోక్ రెడ్డి శాలువాతో సత్కరించి మోమెంటో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీకి ఆలయ విశిష్టతను వివరించారు. పిప్పర్‌వాడ టోల్ ప్లాజాను, పెన్‌గంగా వద్ద సరిహద్దును, బోరజ్ చెక్‌పోస్ట్‌ను ఎస్పీ పరిశీలించారు. ఎస్పీ వెంట డీఎస్పీ జీవన్ రెడ్డి, సీఐ సాయినాథ్, ఎస్సై పురుషోత్తం, ఎస్సై మధు కృష్ణ సిబ్బంది తదితరులున్నారు.

# కలిసికట్టుగా ఆడితేనే విజయం

## హాకీ అసోసియేషన్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్ రెడ్డి

**ఆదిలాబాద్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
క్రీడాకారులు కలిసికట్టుగా పట్టుదలతో ఆడితేనే విజయం సాధ్యమని హాకీ అసోసియేషన్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో మేజర్ ధ్యాన చంద్ హాకీ ఫీల్డ్లో ఏర్పాటు చేసిన హాకీ ఉమ్మడి జిల్లాస్థాయి సీనియర్ పురుషుల ఎంపిక పోటీలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళికతో ఆడితే విజయం సులభం అవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమలోని ప్రతిభను కనబరుస్తూ అవకాశాలను అందిపుచ్చు కోవాలన్నారు. నిరంతరం సాధన చేస్తూ క్రీడా నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పార్థసారథి మాట్లాడుతూ ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 16 నుంచి 18 వరకు కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లో జరిగే 8వ రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల హాకీ టోర్నమెంట్లో ప్రాతి నిధ్యం వహిస్తారన్నారు. వారికి మేనేజర్ డేవిడ్ రాజు, శిక్షకునిగా జే.రవీందర్ వ్యవహరిస్తారన్నారు. కార్యక్రమంలో ఖేలో ఇండియా కోచ్ శ్రీనివాస్, సీనియర్ ప్లేయర్ అతుల్, పాల్గొన్నారు.

**ఎంపికైన క్రీడాకారులు వీరే..**
కొడప జంగు, వెట్టి జాకు, వెట్టి భీమ్ రావ్, పవార్ అమర్నాథ్, విజయ్ రెడ్డి, సుదర్శన్, హాడ్సే గజానంద్, చౌహాన్ వంశీ, మెస్రం అజయ్, శేఖర్, సంగం గౌతమ్, రామ్కుమార్, కిరణ్ కుమార్, పెద్దివార్ శ్రీనివాస్, అశోక్, షేక్ మహమ్మద్, కొడప ప్రదీప్ ఉన్నారు.

# విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలి

■ టెన్త్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి
■ విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి..





**ఆదిలాబాద్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
మరో వారం రోజుల్లో జరగనున్న పదవ తరగతి పరీక్షలకు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా సిద్ధమై ప్రశాంతంగా పరీక్షలు రాయాలని జిల్లా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. పట్టణంలోని ఆదర్శ పాఠశాలను సందర్శించిన ఆయన పదవ తరగతి విద్యార్థులతో పలు అంశాలపై మాట్లాడారు. విద్యార్థులు మంచిగా చదవాలని, పరీక్షలు బాగా రాయాలని, మంచి మార్కులు సాధించాలని సూచించారు. ప్రతి తరగతి గదిని పరిశీలించారు. ప్రత్యేక తరగతులకు హాజరై వీక్ గా ఉన్న సబ్జెక్టులపై దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా లేవా అని ఆరా తీశారు. కిచెన్, స్టోర్ రూంలను సందర్శించి బియ్యం నిల్వలు, కూరగాయల నాణ్యతను, సరుకుల స్టాక్‌ను పరిశీలించారు. కాల పరిమితి ముగిసిన వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించవద్దని నిర్వాహకులకు సూచించారు. నాణ్యత లేమితో కూడిన నాసిరకం బియ్యం, ఇతర ఏవైనా సరుకులు పాఠశాలకు కేటాయిస్తే మండల అధికారులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ రాజశేఖర్, డీఎంహెచ్ఓ, ఉపాధ్యాయులు, ఆర్బీఎస్కే టీమ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభాన్ని తొలగించాలి



**ముథోల్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రమైన ముథోల్‌లోని సాయి మాధవ్ నగర్ కాలనీలో విద్యుత్ స్తంభం తొలగించాలని బుధవారం కాలనీవాసులు పేర్కొంటున్నారు. ఇటీవల డ్రైనేజీ పనులు ప్రారంభం కావడంతో విద్యుత్ స్తంభం డ్రైనేజీ మధ్యలో ఉంది. జ్యోతిబాపూలే పాఠశాల, కాలనీవాసులు డ్రైనేజీ లేక గత కొన్ని ఏళ్లుగా ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. డ్రైనేజీ పనులను ప్రారంభించడానికి విద్యుత్ స్తంభం మధ్యలో ఏర్పడడంతో పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి.



# అక్రమంగా తరలిస్తున్న దేశీదారు పట్టుకున్న ఎక్సైజ్ అధికారులు

**ఆసిఫాబాద్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
కొమరంభీం అసిఫాబాద్ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు, మహారాష్ట్రలోని చంద్రాపూర్-గడ్చిరోలి-సిర్వాంచ బస్సులో దేశీదారు అక్రమంగా తరలిస్తున్నారు. వాంకిడి మండలంలోని గోయాగాం వద్ద బుధవారం ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. వీటి విలువ రూ.58,970 ఉంటుందని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

# ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌పై ఫోక్సో కేసు

**మంచిర్యాల, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌పై పోక్సో కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ ప్రమోద్ రావు తెలిపారు. ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న ఓ విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని ఆమె తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. తోటి ఉపా ధ్యాయురాలితో అసభ్యకరంగా వ్యవహరించినందుకు గాను రామకృష్ణపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.



# చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం

■ సమన్వయంతో శాంతిభద్రతల పరిరక్షణ ■ ప్రజల భద్రత, బాధ్యత పోలీసులదే..
■ పెండింగ్ కేసులు పరిష్కరించాలి ■ విధుల్లో అలసత్వం ప్రదర్శించకూడదు
■ ఎల్లఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలి ■ రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**మంచిర్యాల, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
రామగుండం పోలీసు కమిషనరేట్ పరిధిలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. బుధవారం మంచిర్యాల పోలీసు స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ పోలీసుస్టేషన్‌లోని కేసుల వివరా లను పోలీసుస్టేషన్ నిర్వహణ, విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. నేరాల నియంత్రణ కోసం చేపడుతున్న చర్యలు, రౌడీ షీటర్ల బైండోవర్లు, కౌన్సెలింగ్, మొదలైన విషయాలను పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ మంచిర్యాల జోన్ రామగుండం పోలీసు కమిషనరేట్‌లో అధికంగా విస్తరించి ఉందన్నారు. మంచిర్యాల పట్టణం పారిశ్రామికంగా అభివృద్ధి చెందు తుందన్నారు. భద్రత, పరిరక్షణ ట్రాఫిక్ విషయంపై అధికారులతో మాట్లాడారు. ప్రజలకు ఉత్తమమైన పారదర్శకతో, చట్టభద్రతతో ఉత్తమ సేవలు అందించడంపై చర్చించారు. పోలీసుకమిషనరేట్ పోలీసుశాఖ బాధ్యతా యుతంగా ఉంటామని అందులో భాగంగా పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశామన్నారు. పారిశ్రామిక ప్రాంతం ఎక్కువగా ఉండడంతో రాత్రి సమయంలో డ్యూటీకి వెళ్లేవారు, ఇతర వ్యాపారాల నిమిత్తం నిత్యం తిరుగుతుంటారని వారి భద్రత కోసం ప్రతీరోజు పెట్రో లింగ్ నిర్వహిస్తామన్నారు. సిబ్బంది అంతా సమన్వ యంతో పనిచేస్తూ ప్రజలకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నామని సీపీ తెలిపారు. సీపీ వెంట మంచిర్యాల డీసీపీ భాస్కర్, మంచిర్యాల ఎస్‌హెచ్‌వో ప్రమోద్ రావు, మహిళ పోలీసు స్టేషన్ సీఐ నరేశ్ కుమార్, ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.



**బ్లూకోల్ట్స్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి...**
నేరాల నియంత్రణలో ప్రజలకు అందుబాటులో ఉండే బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీసు కమిషనర్ అంబర్‌కిషోర్ ఝా సూచించారు. రామగుండం కమిషనరేట్ హెడ్‌క్వార్టర్స్‌లో బుధ వారం పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీసు కమిషనరేట్ పరిధిలో చాలా వరకు పారిశ్రామిక ప్రాంతం ఉందని ఈ ప్రాంతంలో జరిగే విషయాలపై ప్రతీఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డయల్ 100కు కాల్ వచ్చినప్పుడు వేగంగా స్పందించాలని, తక్కువ సమయంలో సంఘటన స్థలానికి చేరుకొని సేవలు అందించాలని సూచించారు. ప్రజలతో బాధ్యతాయుతంగా మెలగాలని, బాధితులకు భరోసా కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచి ఏసీపీ రాఘవేంద్రరావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, బ్లూకోల్ట్స్, పెట్రోకార్, వర్టికల్ ఇన్‌చార్జిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కళ్లద్దాలు అందజేసిన కలెక్టర్





**ఆదిలాబాద్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
అదిలాబాద్ రూరల్ బంగారిగూడ ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బుధవారం కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు కళ్లద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ స్కూల్స్, హాస్టల్ విద్యార్థులకు గతవారం నుండి నిర్వహిస్తున్న స్క్రీనింగ్ పరీక్షలలో భాగంగా జిల్లాలో 1780 మందిని గుర్తించడం జరిగిందనీ, బంగారిగూడ మోడల్ పాఠశాలలో 18 మందికి దృష్టి లోపం ఉందని గుర్తించి కళ్లద్దాలు అందజేయడం జరిగిందన్నారు. కంటి సమస్యలు రాకుండా ప్రతీ ఒక్కరూ ఆహార నియమాలు పాటించాలని, ఆర్‌బీఎస్‌కే ద్వారా కంటి సమస్యలు ఉన్నవారు పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ప్రతీ పాఠశాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వేసవిలో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచాలన్నారు. సంబంధిత అధికారులు, సిబ్బంది విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి నరేందర్, శ్రీనివాస్, డాక్టర్ సర్వరాజ్, నరేందర్, ప్రిన్సిపల్ రాజశేఖర్ పాల్గొన్నారు.




## కిష్టాపూర్ కేజీబీవీ పాఠశాలలో
## ట్వినింగ్ స్కూల్ ప్రోగ్రాం

**జన్నారం, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని కిష్టాపూర్ కేజీబీవీ పాఠశాలలో, మండలంలోని రేండ్లగూడ ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ట్వినింగ్ ఆఫ్ స్కూల్ ప్రోగ్రాం నిర్వహించారు. బుధవారం రేండ్లగూడ పాఠశాల విద్యార్థులు, కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్‌కు వెళ్లి ఆ పాఠశాలలో ఉన్న సౌకర్యాలు, హాస్టల్ విద్యార్థుల పరిస్థితులు, విద్యా బోధన, భోజన సౌకర్యాలు వివిధ అంశాలను కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీవాణిని అడిగి తెలుసుకున్నారు. భోజన వసతుల గురించి పూర్తి వివరాలుసేకరించారు. రేండ్లగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్, ఉపాధ్యాయులు విమల సుజాత శ్రీలత మంజుల తదితరులున్నారు.

## గ్రామాల్లో పారిశుధ్య లోపం
## తలెత్తకుండా చూడాలి



**తాండూర్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
గ్రామాల్లో పారిశుధ్య లోపం తలెత్తకుండా పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు తెలిపారు. బుధవారం తాండూరు మండలంలోని కిష్టంపేట, తాండూర్, రాజీవ్ నగర్ గ్రామపంచాయతీలను ఆయన తనిఖీ చేశారు. నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్లను ఆయన సందర్శించారు. తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి సెగ్రిగేషన్ షెడ్‌కు తరలించాలన్నారు.

## గొడవలు చేస్తే చర్యలు
## బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్

**బెల్లంపల్లి, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
భూదందాలు, సెటిల్మెంట్లు, గొడవలు చేస్తే సీరియస్‌గా ఉంటుందని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ హెచ్చరించారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి రూరల్ సర్కిల్లో పరిధిలోని రౌడీషీటర్లకు బుధవారం సీఐ ఆఫీసులో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ అందరూ సత్ప్రవర్తతో ఉండాలనీ, ఎవరూ లాఅండ్ ఆర్డర్ ఇషులు చేయకూడదన్నారు. ఎటువంటి భూసెటిల్మెంట్లు, ఎటువంటి పంచాయతీలు చేయకూడదన్నారు. ఏదైనా సమాచారం ఉంటే పోలీసు వారితో షేర్ చేసు కోవాలన్నారు. సత్ప్రవర్తన కలిగిన వారి సీట్లు తొలగిస్తా మని హామీ ఇచ్చారు.

## ఫీజు రాయితీ పొందాలి

**ముథోల్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
ఈ నెలాఖరులోపు ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించి 25శాతం రాయితీ పొందాలని మున్సిపల్ కమిషనర్ రాజేశ్ కుమార్ సూచించారు. బుధవారం తన కార్యాలయంలో దరఖాస్తుదారులు, రియల్టర్లకు ఎల్ఆర్ఎస్పై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. పట్టణంలో ఎల్ఆర్ఎస్ కోసం 6,288 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వానికి ఆదాయం రావాల్సి ఉందని వెల్లడించారు. బుధవారం 30మంది ఎస్ఆర్ఎస్ ఫీజుచెల్లించగా, రూ. 2.66 లక్షలు వచ్చినట్లు వివరించారు.

## కెఎన్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సామగ్రి అందజేత



**సారంగాపూర్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
మండలంలోని జామ్ గ్రామానికి చెందిన కోర్వ నవీన్ రెడ్డి న్యాయవాది నెలకొల్పిన కోర్వ నవీన్ రామ క్రిష్ణ రెడ్డి ట్రస్ట్ (కెఎన్ఆర్) జాం/ హైదరాబాద్ గార్ల ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని జామ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు,ఇంగ్లీష్ డీ క్షణరీలు అభ్యాస సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జనార్ధన్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లోజి నర్సయ్య లు మాట్లాడుతూ..పాఠశాల అభివృద్ధిలో దాతల సహకారం కీలకమని,సమాజ భాగస్వామ్యంతో పాఠశాలలు ప్రగతి బాట పడతాయని అన్నారు. కోర్వ నవీన్ రెడ్డి న్యాయవాది కెఎన్ఆర్ ట్రస్టు అందించిన సహకారంతో ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలను శ్రద్ధగా చదివి పది పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులు తెచ్చుకొని తల్లి దండ్రులకు పాఠశాలకు మండలానికి మంచిపేరు తేవాలని సూచించారు. ముందుగా పరీక్షలు రాయబోయే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యం, మహేష్, లింగారెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్య నియంత్రణకు చర్యలు

### ట్రాఫిక్ కానిస్టేబుళ్లను నియమిస్తాం - మంచిర్యాల డీసీపీ భాస్కర్



**బెల్లంపల్లి, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లిలో ట్రాఫిక్ సమస్య నియంత్రణకు చర్యలు చేపడుతున్నట్టు మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ తెలిపారు. బుధవారం సాయంత్రం బెల్లంపల్లి పట్టణంలోని మెయిన్ బజార్, అంబేద్కర్ చౌరస్తాను డీసీపీ సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ రద్దీ ఎ క్కువగా ఉన్నందున చౌరస్తాతో పాటు మెయిన్ రోడ్డు, ముఖ్య కూడళ్లలో ప్రధాన రహదారిపై వ్యాపారుల వాహనాలు పార్కింగ్ చేయకూడదన్నారు. ప్రధానరహదారికి ఇరు వైపుల ఐదుమీటర్ల దూరం వరకు ఎలాంటి వాహనాలు పార్కింగ్ చేయకుండా చూడాలన్నారు. ట్రాఫిక్కు అంతరాయం లే కుండా చూడాలని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్ దేవయ్యను ఆదే శించారు. అంబేద్కర్ చౌరస్తాలో, ఇతర రద్దీ కూడళ్లలో ట్రాఫిక్ పోలీసులను నియమించాలన్నారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలు పాటించి పోలీస్ శాఖకు సహకరించాలని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. డీసీపీ వెంట బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, వన్ టౌన్ ఎస్సై రాకేష్ ఉన్నారు.

**పోలీస్ స్టేషన్ల తనిఖీ...**
బెల్లంపల్లి వన్ టౌన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్‌ను మంచిర్యాల డీసీపీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ రికార్డులు కేసుల నమోదు తీరును పరిశీలించారు. బార్లు, వైన్ షాపుల్లో ఘటనలు జరుగుతున్న దృష్ట్యా వాటిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హెూలీ రంజాన్ పండుగ సందర్భంగా ఎలాంటి గొడవలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పండుగను ప్రశాంతంగా జరుపుకునేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలన్నారు.

## ఎస్పీని కలిసిన బీజేపీ నాయకులు



**ఆదిలాబాద్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అఖిల్ మహాజన్‌ను బుధవారం ఆదిలాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు పతంగె బ్రహ్మానంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ లో లా అండ్ ఆర్డర్ సక్రమంగా అమలయ్యే విధంగా చూడాలని కోరారు. దానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని అయన తెలిపారు.

## రెండు బైక్‌లు ఢీకొని
## ఒకరికి గాయాలు

**కడెం, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని ఎస్బీఐ సమీపంలో బుధవారం రెండు బైక్‌లు ఢీకొన్న ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు దస్తురాబాద్ మండలం మున్యాల్‌కు చెందిన ఇద్దరు యువకులు ఇంటర్ పరీక్షలు రాసేందుకు ద్విచక్ర వాహనంపై కడెం వస్తుండగా ఎస్బీఐ బ్యాంక్ వైపు నుంచి బైక్‌పై వస్తున్న ధర్మాజీపేట్ గ్రామానికి ఎల్లయ్య బైక్‌ను ఢీకొట్టారు. ఘటనలో ఎల్లయ్య కాలుకు తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108కు సమాచారం అందించడంతో ఖానాపూర్ ఆస్పత్రికి తరలించారు.

## ప్రమాదవశాత్తు బావిలోపడి
## యువకుడు మృతి

**కౌటాల, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
ప్రమాదవశాత్తు బావిలోపడి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. మొగడదగడ్‌కు చెందిన ఉ ర్వత్ దౌలత్ (26) కొంతకాలంగా మద్యానికి బానిసై మతిస్థిమితం కోల్పోయాడు. మంగళవారం మద్యం మత్తులో ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. బుధవారం ఉదయం గ్రామ శివారులోని బావిలో మృతదేహం కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. మృతుని తల్లి నిర్మలబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.



## ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు
# సాధించిన వంశీ

**బెజ్జూర్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి నాగారపు వంశీ యాదవ్ సత్తా చాటారు. మంచిర్యాల పట్టణానికి చెందిన నాగారపు రామయ్య-రేణుకల కుమారుడు నాగారపు వంశీ యాదవ్ ఇటీవల వెలువడిన గ్రూప్-2లో 72వ ర్యాంక్ సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. గ్రూప్ -4 లో కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్లో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించారు. అంతకుముందు అంతకు ముందు వీఆర్వోగా, పంచాయతీ కార్యదర్శిగా, ఫారెస్ట్ బీట్ అధికారిగా, ఉద్యోగాలు సాధించారు. నాగారపు వంశీ యాదవ్ బీటెక్ విద్యాభ్యాసం పూర్తి చేసిన అనంతరం ప్రభుత్వం ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేయడంతో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని పట్టుదలతో ప్రణాళిక ప్రకారం ప్రిపేర్ అవుతూ పరీక్షలకు హాజరై ఏకంగా ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఒక్క ప్రభుత్వ ఉద్యోగం సాధించడం కష్టంగా ఉన్నప్పటికీ ఇష్టపడి చదివి పట్టుదలతో ఐదు ఉద్యోగాలు సాధించడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వైభవంగా కొనసాగుతున్న
# లక్ష్మీనారాయణ బ్రహ్మోత్సవాలు

**ముథోల్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా లోకేశ్వరం శివారులో వెలిసిన లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో బుధవారం రెండవ రోజు బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగాయి. స్థాపిత దేవత పూజ, హోమం, పంచసూక్త ఆహ్వానాలు, చండీయాగం, హారతి, మంత్రపుష్పం, ప్రసాదం కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణం ఉంటుందని కల్యాణానికి అందరూ గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి స్వామి వారి కృపకు పాత్రులకు ఆలయ పూజారి కోరారు.

## సైన్స్‌తో విద్యార్థుల్లో
# శాస్త్రీయ ధృక్పథం

**పెంచికల్‌పేట, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
సైన్స్ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందుతుందని జిల్లా సైన్స్ అధికారి కటకం మధుకర్ అన్నారు. మండలంలోని చేడ్వాయి ఉన్నత పాఠశాలలో బుధవారం మొబైల్ సైన్స్ ల్యాబ్ ద్వారా పలు ప్రయోగాలు చేశారు. ఆయన మాట్లాడుతూ సైన్స్ ప్రయోగాలు చేయడం ద్వారా విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం కలుగుతుందన్నారు. పరిశోధన శక్తి పెరిగి నూతన ఆవిష్కరణలకు ఆస్కారం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఈవో రమేశ్ బాబు, ఉపాధ్యాయులు రాకేశ్, సుమిత, రాజ్ కమలాకర్, శిల్ప పాల్గొన్నారు.



# మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి





## కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

**ఆసిఫాబాద్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. మండలంలోని గోయగాం ఉన్నత పాఠశాలను బుధవారం సందర్శించారు. మధ్యాహ్నం భోజనం, హాజరు పట్టికను పరిశీలించారు. పదో తరగతి ప్రీఫైనల్ పరీక్షల తీరును పర్యవేక్షించారు. విద్యార్థులు వార్షిక పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. అనంతరం మండలంలోని ధనోరా వద్ద ఉన్న మిషన్ భగీరథ పంప్ హౌస్ను సందర్శించారు. ఈఈ రాకేశ్ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. వేసవిలో తాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంఈవో ఆడే ప్రకాశ్, ఉపాధ్యాయులున్నారు.

**'ధరణి' దరఖాస్తులు పరిష్కరించాలి...**
వివిధ భూ సమస్యలపై ధరణి పోర్టల్లో పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లాతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని మండలాల తహసీల్దార్లతో ధరణి (భూభారతి)లో వచ్చిన సమస్యలపై సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయి పరిశీలించి, రికార్డులు సరిచూసి దరఖాస్తులు పరిష్కరించాలన్నారు. ప్రతీ ఫైల్ వివరాలు రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్, ఆర్డీవో లాగిన్‌లో ఉన్న రికార్డులను త్వరగా పరిష్కరించాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై అధికారులు ప్రతిరోజూ సమీక్ష నిర్వహించాలని సూచించారు.

## 17 నుంచి కష్టు గుర్తింపు సర్వే



**ఆదిలాబాద్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
ఈనెల 17 నుంచి జిల్లాలో నిర్వహించే కుష్ఠు గుర్తింపు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని డీఎంహెచ్ నరేందర్ రాథోడ్ అన్నారు. డీఎంహెచో సమావేశ మందిరంలో ఎల్సీడీసీ సర్వేపై బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆశ కార్యకర్తలు ఈనెల 17 నుంచి 30వరకు తమకు కేటాయించిన ఇళ్లను సందర్శించి కుష్ఠు అనుమానితులను గుర్తించాలన్నారు. సమావేశంలో జిల్లా కుష్టు నివారణ అధికారి గజానంద్, టీబీ నియంత్రణ అధికారి సుమలత, డీపీఎంవోలు రమేశ్, వామన్రావు, వైద్యాధికారులు, లెప్రసీ నోడల్ పర్సన్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు. అంకోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బంగారుగూడలో నిర్వహించిన వ్యాధి నిరోధక టీకాల శిబిరాన్ని డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్ పరిశీలించారు.

## వంద రోజులు పని కల్పించాలి

**ఆసిఫాబాద్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
ఉపాధిహామీ పథకంలో కూలీలకు వంద పనిదినాలు కల్పించాలని జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతిగౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జాబ్కార్డు కలిగిన ప్రతీ కుటుంబానికి పనిదినాలు కల్పించాలన్నారు. పనులను ముందుగా గుర్తించి సుమారు వందమంది కూలీలు పనిచేసేలా ప్రోత్సహించాలన్నారు. పంచాయతీల్లోని నర్సరీలను ప్రతిరోజూ సందర్శించి మొక్కల సంరక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వందశాతం పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. ఎంపీడీవో అల్బర్ట్ తదితరులు ఉన్నారు.



## ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ
# శ్రద్ధ వహించాలి
## ఎస్పీ డీవీ శ్రీనివాసరావు



**ఆసిఫాబాద్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
పోలీసు శాఖలో విధులు నిర్వర్తిస్తున్న ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీసు హెడ్ క్వార్టర్స్లో బుధవారం హైదరాబాద్ కేర్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. పోలీసు అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు ఈసీజీ, షుగర్, బీపీ, పల్స్ రేట్, 2డీ ఏకో తదితర వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అధికారులు, సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశామన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవ చేసే పోలీసులు ఆరోగ్యానికి ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ప్రభాకర్రావు, డీఎస్పీ కరుణాకర్, సీఐ రాణాప్రతాప్, ఆర్బి పెద్దన్న, సీఐ రవీందర్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ శ్రీధర్, సిబ్బంది శంకర్రెడ్డి, విజయ్, సీనియర్ ఆర్థో సర్జన్ విశ్వనాథ్, కార్డియాలజిస్ట్ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటుకు ధీటుగా బోధన

**ఆదిలాబాద్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా సర్కారు బడుల్లో విద్యాబోధన సా గుతుందని డీఈవో ప్రణీత అన్నారు. సాత్నాల మండలం జామిని ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. విద్యార్థుల చదువు కోసం గ్రామస్తులు రూ.60వేల విలువైన టీవీని అందించడం అభినందనీయమని కొనియాడారు. మారుతున్న కాలానికి అనుకూలంగా డిజిటల్ తరగతులు దోహదపడతాయన్నారు. విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో గంగుల శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు శరత్ యాదవ్, ఎస్ఎంసీ చైర్మన్ దేవ్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

# 'అక్రమ అరెస్టులపై తిరుగుబాటు తప్పదు'



**ఆదిలాబాద్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
ఆదివాసీల అక్రమ అరెస్టులపై తిరుగుబాటు తప్పదని ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) రాష్ట్ర కో కన్వీనర్ గోడం గణేశ్ హెచ్చరిచారు. మావల మండలం బట్టి సావర్గాం శివారు లో గల కుమురంభీం గూడలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కుమురంభీం జిల్లా వాంకిడి మండలం రింగారిట్ గ్రామంలో వారం క్రితం గ్రామ పటేల్ జంగు, రాములను చెట్లు నరికారనే నేపంతో అరెస్ట్ చేశారని విమర్శించారు. వారిని వెంటనే విడుదల చేయడంతో పాటు కేసులు ఎత్తివేయాలన్నారు. టైగర్‌జోన్ పేరుతో ఆదివాసీ గ్రామాలను తరలించే కుట్రలను ఆపాలని, లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇందులో తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోజ్, మహిళా సం ఘం జిల్లా అధ్యక్షురాలు రేణుక, ఉపాధ్యక్షురాలు ఇందిరా, డివిజన్ అధ్యక్షురాలు లలిత, నాయకులు నాగోరావ్, ఆనం ద్వ్, పార్వతిబాయి, తదితరులున్నారు.

# స్త్రీనిధి రుణాలు వందశాతం రికవరీ చేయాలి

### ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**ఆసిఫాబాద్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
మహిళా సంఘాల అభివృద్ధిలో భాగంగా అందించే స్త్రీనిధి రుణాలను మార్చి నెలాఖరులోగా రికవరీ చేయాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం డీఆర్డీవో దత్తారావుతో కలిసి ఏపీఎంసీ, సీసీలు, మెప్మా సిబ్బందితో స్త్రీనిధి రుణాల రికవరీ, నూతన రుణాల జారీ, ప్రమాద బీమా, బ్యాంకు లింకేజీ అంశాలపై సమీక్ష నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్త్రీనిధి కింద తీసుకున్న రుణాలు, ఓవర్ డ్యూస్ రికవరీ వందశాతం పూర్తి చేసేవిధంగా అధికారులు మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. అధిక బకాయిలు ఉన్న సభ్యులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. వందశాతం రుణాలు చెల్లించిన సంఘాలకు నూతన రుణాలు మంజూరు చేయాలన్నారు. ప్రతిఒక్కరూ ప్రమాద బీమాకు ప్రీమియం చెల్లించేలా అవగాహన కల్పించడంతోపాటు వందశాతం బ్యాంకు లింకేజీ పూర్తి చేయాలని ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేసేవారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం మండలాల వారీగా సమీక్షించారు. అదనపు డీఆర్డీవో రామకృష్ణ, జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు, మెప్మా ప్రాజెక్టు అధికారి మోతీరాం, సిబ్బంది పాల్గొన్నారు.





## నీటి కొరత రానివ్వొద్దు

**మామడ, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
అటవీ ప్రాంతంలో జంతువులకు నీటి వనరుల కొరత లేకుండా చర్యలు చేపట్టా లని బాసర సర్కిల్ సీసీఎఫ్ శర్వానంద్ సూచించారు. బుధవారం మామడ అటవీ క్షేత్ర పరిధిలోని భీమన్న గుట్ట, ఆరేపల్లి అటవీ ప్రాంతంలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నీటి కుంటల నిర్మాణం, సాసర్పిట్లు, నీటిచెల్మ లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. నీటి కుంటల సమీపంలో కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. నీటి వనరుల వద్దకు వచ్చే నీలుగాయి, సాంబర్, జింక తదితర అటవీ జంతువులు, పక్షులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డీఎఫ్ఓ నాగినిభాను, ఎఫ్ఆర్వో అవినాశ్, ఎఫ్ఎస్ఓ ప్రభాకర్, ఎఫ్‌బీఓలు రమేశ్, మౌనిక ఉన్నారు.

## కంటి వైద్య శిబిరం



**నిర్మల్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
కళ్లను కాపాడుకుంటేనే జీవితాన్ని చూడగలుగుతామని ప్రముఖ కంటివైద్యుడు కృష్ణంరాజు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆదర్శనగర్ శిశుమందిర్‌లో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. డాక్టర్ సతీశ్ చెవి, ముక్కు, గొంతు పరీక్షలు, డాక్టర్ ప్రవీణ్ జనరల్ చెకప్ చేసి మందులు అందించారు. విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ చదువుపై దృష్టిపెట్టాలన్నారు. ఆహారంలో కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్స్, కొవ్వు పదార్థాల ను కచ్చితంగా ఉండేలా చూసుకోవాలని సూ చించారు. కార్యక్రమంలో శిశుమందిర్ జిల్లా కార్యదర్శి షోలాపూర్ రాజేశ్వర్, క్లైక్లనిక్ ప్ర ముఖ్ కలిమహంతి వేణుమాధవ్, సాదు జ నార్ధన్‌రెడ్డి, పుష్పలత తదితరులున్నారు.

## నిధులు కేటాయించాలి

**నిర్మల్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలని ఏబీవీపీ నగర కార్యదర్శి మేస్త్రి సాయికుమార్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత బడ్జెట్‌లో 7 శాతం నిధులే కేటాయించి ఆ మొత్తాన్ని కూడా పూర్తిగా విడుదల చేయకపోవడంతో ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ రాక పేద విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశా రు. విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయిస్తేనే విద్యావ్యవస్థ గాడిలో పడుతుందని తెలిపారు. నాయకులు తేజ, శేఖర్, సాయిప్రసాద్, అజయ్, గణేశ్, సందీప్ పాల్గొన్నారు.

## నిర్మల్ నుండి ధర్మపురికి బస్సులు

**నిర్మల్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానానికి నిర్మల్ నుండి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి బుధవారం తెలిపారు. ఈనెల 13, 14వ తేదీల్లో జరిగే కామదహనం, స్వామి వారి కళ్యాణం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం బస్సులు ఏర్పాటు చేశామన్నారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## భారీగా టేకు చెట్లు నరికివేత



**ఇచ్చోడ, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
సిరిచెల్మ అటవీ ప్రాంతంలోని ఫకీర్పేట్ బీట్‌లో టేకు చెట్లు స్మగ్లర్ల చేతిలో నరికివేతకు గురవుతున్నాయి. టేకుచెట్లను నరికి సైజులుగా మార్చి బైక్‌లపై తరలిస్తున్నట్లు తెలుస్తోంది. మాన్కపూర్ వద్ద చెక్‌పోస్టు ఉన్నప్పటికీ కలప తరలింపుకుపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. సిరిచెల్మలో టైగర్ జోన్ అటవీ అధికారి క్యాంపు కార్యాలయం, ఫకీర్పేట్ వద్ద క్యాంపులు ఉన్నాయి. వీటికి సమీపంలోనే టేకు చెట్లు నరికివేతకు గురికావడం అటవీశాఖ పనితీరుకు అద్దం పడుతోంది. దీనిపై టైగర్ జోన్ ఎస్ఆర్వో నాగవత్ స్వామిని ఈ విషయమైన వివరణ కోరగా టేకు చెట్లు నరికినట్లు తమదృష్టికి వచ్చిందని, చెట్లు నరికిన వారి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి



**ముథోల్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని ఎస్పీ జానకీ షర్మిల అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎస్పీ అవినాష్ కుమార్, రూరల్ సీఐ నైలు, ఎస్సై అశోక్, క్యాంప్ ఇన్చార్జి రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల పింఛన్ పెంచాలి

**శ్రీరాంపూర్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
బొగ్గుగని రిటైర్డు కార్మికులకు ఇప్పుడిస్తున్న పింఛన్ ఏమాత్రం సరిపోవడం లేదని, పెంచాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ లోకసభ దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం ఆయన ప్రశ్నోత్తరాల సమయంలో రిటైర్డు కార్మికుల పింఛన్ సమస్యపై మాట్లాడారు. 35ఏళ్ల క్రితం కాకా వెంకటస్వామి బొగ్గుగని కార్మికులకు పింఛన్ హక్కు కల్పించారని, అప్పటి నుంచి పెంచలేదని, రూ.1500 మాత్రమే ఇప్పటికీ పొందుతున్నారని అన్నారు. సింగరేణి కార్మికులు తెలంగాణ కోసం కొట్లాడారని, దేశం కో సం వెలుగు ఇస్తున్న కార్మికుల జీవితం ఉద్యోగ విరమణ తర్వాత చీకట్లో మగ్గుతోందని తెలి పారు. దశాబ్దాల క్రితం నిర్ణయించిన పింఛన్ ఇప్పుడెలా సరిపోతుందని, వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## సన్నాలకు బోనస్‌ను వెంటనే చెల్లించాలి



**దండేపల్లి, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
అర్హులైన రైతులకు వెంటనే రుణ మాఫీ చేయాలని, సన్నరకం ధాన్యానికి రైతులకు 500 రూపాయల బోనస్ చెల్లించాలని కోరుతూ దండేపల్లిలో ఎల్లయ్యపల్లెలో రైతులతో కలిసి బీజేపీ నాయకులు బుధవారం రాస్తారోకో చేపట్టారు. ఉదయం నుంచే ముందస్తుగా బీజేపీ నాయకులు, కార్యకర్తలను దండేపల్లి ఎస్సై తైసినోద్దీన్ ఆధ్వర్యంలో పోలీసులు వారి ఇళ్లలోకి అరెస్ట్‌చేసి దండేపల్లి పోలీసుస్టేషన్‌కు తరలిం చారు. కొందరు నాయకులు ఆందోళన చేయడానికి నాయకులు వస్తే, ఈ విషయం తెలుసుకున్న దండేపల్లి, జన్నారం ఎస్సైలు తైసినోద్దీన్, రాజవర్ధన్ తమ పోలీసు సిబ్బంది పార్టీ కార్యాలయం వద్ద మోహరించారు. వారిని బయటికి రావాలని పోలీసులు పదే పదే చెప్పినప్పటికి వారు వినకుండా పార్టీ కార్యాలయంలో బీజేపీ నాయకులు పత్తిపాక సంతోష్, గుండ రవీందర్, వనపర్తి రాకేష్, గడికొప్పుల సురేందర్ నిరసన దీక్ష చేశారు. కాగా మరికొందరు నాయకులు రైతులతో కలిసి పోలీసుల కళ్లుకప్పి రోడ్డుపై వచ్చి రాస్తారోకో చేపట్టారు. దీంతో పోలీసులు అక్కడి

### దండేపల్లిలో బీజేపీ నాయకుల రాస్తారోకో

చేరుకోని వారిని అదుపులోకి తీసుకుని పోలీసుస్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ చేసిన నాయకులను సొంత పూచికత్తుపై సాయంత్రం విడుదల చేశారు. బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌రైతులకు ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా రైతులను మోసం చేస్తోందన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ విజయకు బీజేపీ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు.

**పోలీసుల మోహరింపు..**

రైతు సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నాయకులు తలపెట్టిన ఆందోళన, రాస్తారోకో జరగకుండా మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, లక్సెట్టిపేట సీఐ అల్లం నరేందర్ ఆధ్వర్యంలో దండేపల్లి, జన్నారం ఎస్సైలు తైసినోద్దీన్, రాజవర్ధన్ పోలీసు సిబ్బందితో తాళ్లపేట, మ్యాదరిపేట, దండేపల్లి, ముత్యంపేట ప్రధాన సెంటర్ల పోలీసు సిబ్బంది మోహరించి వారు బందోబస్తుతో పర్యవేక్షించారు.

## నిర్భయంగా పరీక్షలు రాయాలి

### జెడ్పీ సీఈఓ జితేందర్ రెడ్డి

**తలమడుగు, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
నిర్భయంగా పరీక్షలు రాయాలని జెడ్పీ సీఈఓ జితేందర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. బుధ వారం భరంపూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను జెడ్పీ సీఈఓ జితేందర్ రెడ్డి సందర్శించారు. పదో తరగతి విద్యార్థులను కలుసుకుని పరీక్షల గురించి పలు సూచన లు చేశారు. విద్యార్థులు నిర్భయంగా పరీక్షలు రాయాలని, రివిజన్ చేయాలని ఎటువంటి భయం లేకుండా ఏకగ్రత్త మిమల్ని విజయం వైపు తీసుకెళ్తుందన్నారు. మంచి దస్తూరితో పరీక్షలు రాయాలని జీవితంలో ఒక లక్ష్యం పెట్టు కొని చదవాలని ఎటువంటి చెడు అలవాట్లకు బానిస కాకుండా ప్రణాళికలు వేయాలన్నారు. అమ్మ నాన్నలను దృష్టిలో ఉంచుకొని వారి అభిరుచి మీ అభిరుచి తగ్గట్టు పట్టు వదల కుండా లక్ష్యంతో చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే విద్యార్థుల్లో క్రమశిక్షణ అవలవర్చుకోవాలన్నారు. పరీక్షలు బాగా రాసి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఆయన వెంట ఎంఇవో వెం కట్ రావ్, ప్రధాన ఉపాధ్యాయులు ప్రత్యూష, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

**ఆదిలాబాద్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
వాహనాలను తనిఖీచేస్తున్న క్రమంలో స్కూటీలో గంజాయి తరలిస్తున్న వ్యక్తిని మావల మండల పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఎస్పీ అఖిల్ మహా జన్ ఆదేశాల మేరకు మండల పరిధిలో వాహన తనిఖీలు చేపట్టామని పోలీసులు తెలిపారు. ఈ తనిఖీలలో భాగంగా పిట్టలవాడ కాలానికి చెందిన వెంకట్ స్కూటీలో 176 గ్రా ముల గంజాయి పట్టుబడిందని తెలిపారు. నిందితుడి నుంచి ఒక కార్బన్ కంపెనీ మొబైల్ ఫోన్, స్కూటీ పం చుల సమక్షంలో సీజ్ చేసినట్లు రూరల్ సీఐ ఫణిధర్ తెలిపారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.





# మండుతున్న ఎండలు
# చల్లదనం కోసం పరుగులు

**ఆదిలాబాద్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ఎండలు ముదురుతున్నాయి. మార్చిలోనే భానుడు తన ప్రతాపం చూపుతున్నాడు. ఉక్కపోత షురూ కావడంతో జనం ఇబ్బందులకు గురవుతున్నారు. ఉదయం 11 దాటిందంటే ఎండ తీవ్రత తట్టుకోలేక పోతున్నారు. పగ టి ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ప్రస్తుతం జిల్లాలో 40 డిగ్రీల సెల్సియస్కు చేరువైంది. బేలలో బుధవారం 39.9 డిగ్రీలుగా నమోదైంది. ఈ ఏడాది ఎండలు మండే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. ప్రస్తుతం మధ్యాహ్న సమయంలో ఎండ తీవ్రత పెరగడంతో జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. నిత్యం కిటకిటలాడే బస్టాండ్, రైల్వేస్టేషన్, తెలంగాణ చౌక్, అంబేద్కర్, గాంధీ చౌక్ప్రాంతాలు బోసిపోయి దర్శనమిస్తున్నాయి. చిరు వ్యాపారులు, ఉపాధిహామీ కూలీలు ఇబ్బందులకు గురవుతున్నారు.

**వడదెబ్బతో అప్రమత్తం..**
జిల్లాలో ఎండ తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఎండలో పనిచేసే వారు, తిరిగే వారు త్వరగా వడదెబ్బకు గురయ్యే అవకాశాలు ఉంటాయని పేర్కొంటున్నారు. గొడుగు, ఇతర రక్షణ కవచాలు ధరించాలని సూచిస్తున్నారు. కళ్లు తిరగడం, తీవ్రమైన తలనొప్పి, గుండె దడ, చెమట ఎక్కువగా రావడం, ఫిట్స్ తదితర లక్షణాలు బయట పడతాయని చెబుతున్నారు. శరీరంలో ప్రొటీన్ స్థాయి తగ్గిపోయి అవయవాలు పనిచేయడం ఆగిపోతాయని పేర్కొంటున్నారు. శరీర ఉష్ణోగ్రతలు మామూలు స్థితిలో ఉండేలా చూసుకోవాలని చెబుతున్నారు. వృద్ధులు, చిన్నారులకు వేడిగాలి తగిలినా వడదెబ్బకు గురయ్యే ప్రమాదం లేకపోలేదని వివరిస్తున్నారు. ఎండ వేడి నుంచి తట్టుకునేందుకు ప్రజలు ఏసీలు కూలర్ల కొనుగోలుపై ఆసక్తి కనబరుస్తున్నారు.. ఫలానా దుకాణం అని లేకుండా అడుగడుగునా కూలర్లు విక్రయిస్తున్నారు.. ఎలక్ట్రానిక్ దుకాణాల్లో ఏసీల గిరాకీ పెరిగింది.. నిన్న మొన్నటి వరకు ఎసిలపై రాయితీలు ఇచ్చిన కంపనీలు ప్రజల అవసరాలను గమనించి ధరలు పెంచడమే కాకుండా క్యాష్ అండ్ క్యారీ అంటున్నారు.. ఎండ నుండి తట్టుకునేందుకు ప్రజల జీవన శైలిలో కూడా మార్పు వచ్చింది.. నెత్తిన టోపీ, కాటన్ వస్త్రాలు ధరించడం రోజురోజుకు పెరుగుతుంది. మధ్య తరగతి ప్రజలు ఫ్రిజ్ల కొనుగోళ్లపై ఆసక్తి కనబరుస్తుండగా, పేదలు ఆదిలాబాద్ రంజన్లపై మక్కువ చూపుతున్నారు.. చల్లదనాన్ని ఇచ్చే వాటర్ మిలన్ల అమ్మకాలు జోరందుకున్నాయి.. కొబ్బరి బోండాలను సేవిం చేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఎండ వేడిమి ఇప్పుడే ఇలా ఉంటే ముందు ఎలా ఉంటుందోనని ప్రజలు జంకుతున్నారు.

### పదో తరగతి ఫలితతలో
## జిల్లా ముందుడాలి
### ఎస్సీ కార్పొరేషన్ ఈడి స్పెషల్ ఆఫీసర్ శంకర్



**కుభీర్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
ఈనెల జరిగే పదో తరగతి పరీక్షల్లో నిర్మల్ జిల్లాలోనే కుబీర్ మండలం మొదటి స్థానంలో ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడి శంకర్ అన్నారు. బుధువారం మండలంలోని మలేగాం ఉన్నాత పాఠశాలను సందర్శించి పదో తరగతి విద్యార్థుల తరగతి గదిలోకి వెల్లి విద్యార్థులతో మాట్లాడారు. ఈ నెల 21 నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు తీసుకురావాలని తెలిపారు. అదే విదంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉదయం, సాయంత్రం సమయంలో ఓకే గంట పాటు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారా లేదా అన్ని విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు భయవీడి నిర్భయంగా పరీక్షలు రాస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. వెనుక పడ్డ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారికి మంచి మార్కులు వచ్చేలా చూడలన్నారు. అనంతరం పాఠశాలకు సంబధించిన పలు రికార్డులను పరిశీలించారు. మండల విద్యాధికారి విజయ్ కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు షకీలా హైమద్ సిఆర్పి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

**బజార్హత్నూర్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పిలుపు మేరకు బుధవారం బజార్హత్నూర్ మండల మాజీ సర్పంచ్లు అసెంబ్లీ ముట్టడికి బయలుదేరారు. అయితే ఈ సందర్భంగా పోలీసులు వారిని అక్రమంగా అరెస్ట్ చేశారు. దీనిపై ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు జ్ఞానేశ్వర్, బజార్ హత్నూర్ మాజీ సర్పంచ్ సాయన్న, చందు నాయక్ తాండ సర్పంచ్ కవిందర్లను పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని మం డిపడ్డారు.




కాంగ్రెస్ ప్రభుత్వానికి అక్రమ అరెస్టులు చేయడం తప్ప.. ప్రజల సంక్షేమం కోసం పని చేయడం చేతకాదన్నారు.

# జేబీపీ విద్యాలయంలో మాక్ పోలింగ్



**బెజ్జూర్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
బెజ్జూరు మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే ఇంగ్లీష్ మీడియం విద్యాలయంలో బుధవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులు పార్టీ గుర్తులతో, మే నిఫెస్టో హామీలతో ఎన్నికల్లో పోటీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రత్యక్షంగా ఎన్నికల్లో పాల్గొని ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలో మా పోలింగ్లో సూచించారు. ఇందులో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రాజారాం ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికలపై విద్యార్థులకు అవగాహనకల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. దీని ద్వారా విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బెజ్జూర్ ఎంఈఓ డాక్టర్ సునీత పాల్గొని ఉపాధ్యాయులను విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వసంత్, పాఠశాల చైర్మన్ సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఎంఈఓ సునీతను శాలువా పూలమాలతో సత్కరించారు.



# విద్యార్థినులకు పౌష్టికాహారం అందించాలి
### కేజీబీవీని సందర్శించిన కలెక్టర్ కుమార్దీపక్

**జైపూర్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. జూనియర్ కళాశాల భవనాన్ని పరిశీలించారు. అనంతరం పదో తరగతి విద్యార్థినులతో మాట్లాడారు. ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలని సూచించారు. అనంతరం వసతిగృహ వంట గదులను పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం రసూల్పల్లి, నర్వ, టేకుమట్ల, కిష్టాపూర్ గ్రామాల గుండా నిర్మిస్తున్న గ్రీన్ఫీల్డ్ రహదారి పనుల పురోగతిని పరిశీలించారు. టేకుమట్ల వద్ద రైతులతో మాట్లాడారు. భూసేకరణ వేగవంతం చేసి రోడ్డు పనులు ప్రారంభించాల్సిన సమయంలో రైతులు పంటలు వేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పరిహారం డబ్బుల పరిష్కారం తేలాకే పంటలు వేయడం ఆపుతామని రైతులు కలెక్టర్తో మొరపెట్టుకున్నారు. హైవే నిర్మాణంలో ప్రభుత్వం రైతులకు ఇస్తున్న పరిహారంపై సంతృప్తి చెందని టేకుమట్ల రైతులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ వనజారెడ్డి, ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీవో బాపురావు ఉన్నారు.

# బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్

**దండేపల్లి, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
దండేపల్లి మండలంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో రైతాంగ సమస్యలపై నిర్వహిస్తున్న రైతు ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు హేమంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వీరమల్ల హరిగోపాల్ రావు మాట్లాడారు. ఆరు గ్యారంటీల అబద్ధపు మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో కాలం చెల్లిందన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరంన్నరకాలం కావస్తున్నా హామీలు అమలుచేయలేదన్నారు. ఎన్నికల ముందు రైతులకు సన్నవడ్లకు 500 బోనస్ ఇస్తానని వర్షాకాలం పంట కొనుగోలు చేసి మూడు నెలలు గడిచినా. యాసంగి పంట కో తకు వస్తున్నా రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేయలేదన్నారు. రైతు రుణమాఫీ ఇంకా పూర్తిస్థాయిలో కాలేదన్నారు. రైతులందరికీ రైతు భరోసా ఇంకా ఇవ్వలేదన్నారు. కౌలు రైతులకు కౌలు భరోసా ఇవ్వలేదని, రైతు కూలీలకు ఇస్తా నన్న 12 వేల రూపాయలు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ఎడ్డు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడటం చరిత్రలో లేదన్నారు. గతంలో టీఆర్ఎస్ ఇదే పద్ధతి అవలం భించి తగిన



మూల్యం చెల్లించుకుందన్నారు. ఇప్పుడు కాం గ్రెస్కు ప్రజలు తగిన మూల్యం చెల్లిస్తారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి ఎన్నికల్లో ఇచ్చిన హా మీలను త్వరగా నెరవేర్చాలని లేని పక్షంలో ఈ నెలాఖరున కలెక్టరేట్ ముట్టడి చేస్తామన్నారు. అరెస్టు చేసిన వారిలో నాయకులు సామ వెంకటరమణ, రాజ గురువయ్య, తగరపు గంగన్న తదితరులు ఉన్నారు.

# కోల్ కంట్రోల్ అధికారుల తనిఖీ

**శ్రీరాంపూర్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
సెంట్రల్ కోల్ కంట్రోల్ అధికారులు బుధవారం శ్రీరాంపూర్లో మూసివేసిన ఆర్కే గనిని తనిఖీ చేశారు. ఆ శాఖనాగపూర్ రీజియన్ ఓఎస్ఓ సందీప్ కొత్తగూడెం రీజియన్ ఓఎస్ఓ డీవీ సుబ్రమణ్యం ఏరియా జీఎం ఎం.శ్రీనివాస్తో కలిసి గని మూసి వేసిన తర్వాత తీసుకున్న పర్యావరణ పరిరక్షణ చర్యలను ప్రత్యేకంగా తనిఖీ చేశారు. భూసార పరిరక్షణ ఏ విధంగా చేశారు, పచ్చదనం పెంపులో భాగంగా నాటిన మొక్కలు, ప్రాంతాలకు ఎవరూ వెళ్లకుండా వేసిన కంచెను పరిశీలించారు. ఏరియా ఎస్ఓటు జీఎం సత్యనారాయణ పాల్గొన్నారు.



# ప్రకృతి కనువిందులివి...

మొన్నటి వరకు పచ్చగా ఉన్న అటవీ ప్రాంతం ఒక్కసారిగా మోడుబారి పోయింది.. ఆకులన్నీ రాలీ అన్ని పోగొట్టుకున్న దానిలా బిక్కు బిక్కుమంటూ కనిపించాయి.. ఒక్కో చెట్టు ఒక్కో రకంగా మార్పులకు లోనవుతూ వసంత రుతువును ఆహ్వానిస్తున్నట్లుగా ఉంది. అడవిలో వెళుతుంటే ఆకులన్నీ రాలిపోయి కొన్ని చెట్లు మోడుగా దర్శనమిస్తుంటే.. పూవులు, గింజలు, పూత, కాతతో మరికొన్ని చెట్టు కనువిందు చేస్తున్నాయి.. అక్కడక్కడ నిండుగా పూసిన మోదుగ పూలతో కొన్ని చెట్లు ప్రత్యేక ఆకర్షణతో నిలిచి ఉన్నాయి.. వేసవిలో విరగకాసే మామిడి చెట్టు ఆకుపచ్చటి ఆకులతో నిండుగా, పూత, పిందెలతో అల్లారుతున్నాయి.. మరికొన్ని రంగులు మారి రాలిపోయేందుకు సిద్ధంగా ఉన్నట్లుగా ఉన్నాయి. అడవిలో గ్రామీణులకు ఉపాధినిచ్చే మొర్రి చెట్లు నిండుగా కాతతో దర్శనమిస్తున్నాయి.. మరో పక్క ఈత పళ్లు గుత్తులకు గుత్తులుగా కాశాయి.. ఈ అందాలను చూసేందుకు మనకూ మన పల్లెలకు బయలెళ్లాలని పిస్తోంది కదా..!

## రుణాల పేరుతో మోసం!

**రూ.లక్షలు కాజేత- లబోదిబోమంటున్న బాధిత మహిళలు**

**మంచిర్యాల, మార్చి 12 (ప్రభాత సమాచారం)**

మహిళలకు సులువుగా రుణాలు ఇస్తామని చెప్పి రూ.లక్షలు వసూళ్లు చేసి మోసం చేయడంతో బాధితులు లబోదిబోమంటున్నారు. ఈ నెల 7నకుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలో ముగ్గురు వ్యక్తులు తాము ఆంధ్రా నుంచి వచ్చామని చెప్పుకుంటూ కాలనీల్లో ఇంటింటికీ తిరిగారు. మహిళలకే రుణాలు అంటూ, ఒక్కొక్కరికీ కనీసం రూ.50వేల చొప్పున రుణాలు ఇస్తామని నమ్మించారు. ముందుగా మహిళలు గ్రూప్ గా ఏర్పాటు చేసుకోవాలంటూ ఒక్కొక్కరి నుంచి రూ.3వేల చొప్పున వసూలు చేశారు. అలా పట్టణంలోని విజయ్ బస్తీ, కోసిని, సర్దార్బస్తీ, తదితర కాలనీలకు చెందిన మహిళలు, అంగన్వాడీ టీచర్లు, గృహిణులు మొత్తం వందమందికి పైగా డబ్బులు కట్టారు. అయితే ఈ నెల 11న డబ్బులు చెల్లించిన వారందరికీ రుణాలు ఇస్తామని చెప్పి వెళ్లిపోయారు. కానీ గత రెండు రోజులుగా రుణాల కోసం మహిళలు కాల్స్ చేస్తే అటు నుంచి ఎవరూ లిఫ్ట్ చేయకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. డబ్బులు కట్టిన మహిళలకు రూ.3వేలు తీసుకుని రూ.వెయ్యి విలువైన టేబుల్ ఫ్యాన్లు అంటగట్టారని వాపోతున్నారు. ఆసిఫాబాద్ పట్టణం జూబ్లీ మార్కెట్‌లో తమ ఆఫీసు ఉందని చెబితే అక్కడికి వెళ్లి చూస్తే ఎలాంటి ఆఫీసు లేదు. ఈ వ్యవహారమంతా చూస్తే మోసపోయినట్లుగా గుర్తించారు. ఇంకా కొత్తగా ఎవరూ కూడా డబ్బులు కట్టడం చేయొద్దని బుధవారం సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. ఇదంతా చెప్పుకుంటే ఇబ్బందిగా ఉంటుందని ఎవరూ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయలేదు. మారుమూల ప్రాంతాల్లో ఇంకా బాధితులు ఉండే అవకాశం ఉందని చెబుతున్నారు.



## పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**బోథ్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**

పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని బీఆ ర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశానుసారం అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడంతో బోథ్, సోనాల మండలంలోని బీఆర్ ఎస్ నాయకులు, మాజీ సర్పంచులు హైదరాబాదు బయలుదేరుతు న్నారని సమాచారం తెలుసుకున్న పోలీసులు బుధవారం వారిని బోథ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ అప్పులు తెచ్చి గ్రామాలు అభివృద్ధి చేశామని, చేసిన పనులకు మాకు బిల్లులు రాకపోవడం తో అనేక ఇబ్బందులకు గురవుతు న్నామని, మా కుటుంబాలు రోడ్డు మీదకి వచ్చే పరిస్థితి వచ్చిందని, వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేసి తమను ఆదుకోవాలని, అక్రమ అరెస్ట్‌లకు భయపడేది లేదన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవే ర్చాలని అడిగే వారిపైన ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరైనది కాదన్నారు. భవిష్యత్తులో ప్రజలు ఈ ప్రభు త్వానికి తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రుక్మాన్ సింగ్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల్లో నిబంధనలు పాటించాలి

**ముథోల్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**

నిబంధనల మేరకే ఉపాధిహామీ పనులు చేపట్టాలని, కొలతల్లో తేడాలుంటే ఉపేక్షించబోమని డీఆర్డీవో విజయలక్ష్మి హెచ్చరించారు. బుధవారం బైంసా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉపాధిహామీ పనులపై 15వ బహిరంగ విచారణ చేపట్టారు. మండలంలోని 30 గ్రామపంచాయతీల పరిధిలో చేపట్టిన పనులపై చర్చించారు. సామాజిక తనిఖీ బృందాలతో చేయించిన పనులు వివరాలు తెలుసుకున్నారు. గ్రామపంచాయతీల్లో నాటిన మొక్కలు చనిపోవడం, పని ప్రదేశాల్లో నేమ్ బోర్డులు పెట్టక పోవడం, మస్టర్లలో కూలీల సంతకాలు లేకున్నా వేతనాలు చెల్లించడం లాంటి అంశాలను ప్రజావేదికలో డీఆర్పీలు వెల్లడిం చారు. 2023-24 సంవత్సరంలో రూ.7.50కోట్లతో చేపట్టిన పనుల్లో కొన్ని లోపాలను గుర్తించారు. పంచాయతీ కార్యద ర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు విధులను నిర్లక్ష్యం చేస్తూ రికార్డులను సరిగా నిర్వహించకపోవడాన్ని బయటపెట్టారు. విధుల్లో నిర్లక్ష్యం చేసిన సిబ్బంది నుంచి రూ.35వేలు రికవరీ, రూ.4వేల జరిమానా విధించారు. రానున్న రోజుల్లో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు సమష్టిగా పనులు చేపట్టాలని సూచించారు.

## విద్యార్థులకు వాలీబాల్ కిట్టు అందజేత



**బెజ్జూర్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**

బెజ్జూరు మండలంలోని సోమిని గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు బుధవారం ఎస్సై ప్రవీణ్ కుమార్ వాలీబాల్ కిట్టు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం శారీరక దారుఢ్యం పెంపొందుతుందన్నారు. క్రీడల్లో రాణించిన వారికి పోలీసు ఉద్యోగాలు ప్రత్యేకత ఉంటుందన్నారు. వార్షిక పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు.

### ఉపాధికూలీలను అడ్డుకున్న

## ఫారెస్ట్ బీట్ ఆఫీసర్

**ఉపాధి కూలీల పట్ల దురుసు ప్రవర్తన**

**కాగజ్‌నగర్, మార్చి12 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ మండలం దరిగం ఫారెస్ట్ చెకోపోస్ట్ కెనాల్ వద్ద ఉపాధి హామీ కూలీలు పనుల్లో నిమగ్నమై ఉండగా, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రవి వారిపై దౌర్జన్యంగా ప్రవర్తించిన ఘటన కలకలం రేపుతోంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు బట్టుపల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలు అక్కడ పని చేస్తుండగా మహిళా కూలీలను కూడా ఉపేక్షించకుండా బీట్ ఆఫీసర్ రవి తీవ్ర స్థాయిలో బూతులు తిడుతూ, దౌర్జన్యంగా వ్యవహరించాడు. కూలీల వాహనాల చాబీలు గుంజుకుని, "ఎక్కడి నుంచి వచ్చారు అక్కడికే వెళ్లి పోండి, ఎక్కువ తక్కువ మాట్లాడితే కాళ్లు విరగొడతా, మీ మీద కేసులు పెడతా," అంటూ హెచ్చరించినట్లు కూలీలు ఆరోపించారు. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఉపాధి కూలీలు, స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్లో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రవిపై ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన పోలీసులు, ఎంపీడీవో సమక్షంలో రవి పై కేసు నమోదు చేశారు. ప్రస్తుతం ఈ ఘటనపై రెండు కేసులు బుక్ అయ్యాయి. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన ఉపాధి హామీ హక్కును అడ్డుకోవడమే కాకుండా, మహిళా కూలీలపై దురుసుగా ప్రవర్తించడం అనేది తీవ్రంగా ఖండించదగ్గ విషయమని గ్రామస్థులు పేర్కొన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు.

# కార్తీక్ ఆర్యన్‌తో శ్రీలీల డేటింగ్

### కోడలుపై ఆర్యన్ తల్లి వ్యాఖ్యలపై చర్చ




బాలీవుడ్ నటుడు కార్తిక్ ఆర్యన్ , నటి శ్రీలీల డేటింగ్‌లో ఉన్నారంటూ గత కొన్ని రోజుల నుంచి బీటౌన్‌లో ప్రచారం జరుగుతోంది. కార్తిక్ ఫ్యామిలీ పార్టీలో శ్రీలీల పాల్గొనడంతో ఈ వార్తలు తెరపైకి వచ్చాయి. ఇదిలాఉండగా, తమ ఇంటికి ఎలాంటి అమ్మాయి కోడలిగా రావాలో తెలియజేస్తూ కార్తిక్ ఆర్యన్ తల్లి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఐఫా' వేడుకల్లో పాల్గొన్న ఆమెను నిర్మాత కరణ్‌జోహార్ కాబోయే కోడలి గురించి ప్రశ్నించారు. 'ఒక మంచి వైద్యురాలు మా ఇంటికి కోడలిగా రావాలని మేమంతా కోరుకుంటున్నాం' అని ఆమె తెలిపారు. నటిగా రాణిస్తోన్న శ్రీలీల.. ప్రస్తుతం ఎంబీబీఎస్ చదువుతోన్న విషయం తెలిసిందే. చదువుతోపాటే కెరీర్‌లోనూ కొనసాగడంపై ఎన్నో సందర్భాల్లో ఆమె ఆనందం వ్యక్తంచేశారు. కార్తిక్ – శ్రీలీల డేటింగ్‌లో ఉన్నారంటూ ప్రచారం జరుగుతోన్న వేళ హీరో తల్లి వ్యాఖ్యలు ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. శ్రీలీలను ఉద్దేశించే ఆమె ఈ వ్యాఖ్యలు చేశారని పలువురు భావిస్తున్నారు. దక్షిణాదిలో హీరోయిన్‌గా గుర్తింపుతెచ్చుకున్న శ్రీలీల.. బాలీవుడ్‌లో తన సత్తా చాటుకునేందుకు సిద్ధమయ్యారు. అనురాగ్ బసు దర్శకత్వంలో ఆమె ఓ సినిమా చేస్తున్నారు. ఆ సినిమాలో కార్తిక్ ఆర్యన్ హీరోగా నటించడం విశేషం. ఈ సినిమా చిత్రీకరణ సమయంలోనే కార్తిక్ – శ్రీలీల మధ్య పరిచయం ఏర్పడిరదని.. దీంతో వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారంటూ కొంతమంది మాట్లాడుతున్నారు. మరికొంతమంది మాత్రం వాళ్లది కేవలం స్నేహం మాత్రమేనని.. ఆ స్నేహంతోనే ఆమెను ఆయన ఇంటికి ఆహ్వానించారని అనుకుంటున్నారు. మరోవైపు, ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారిన ఈ డేటింగ్ కథనాలపై నటీనటులు ఎక్కడా స్పందించలేదు. ఇప్పుడు కూడా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో అరడజను సినిమాలున్నాయి. బాలీవుడ్ హీరో కార్తిక్ ఆర్యన్‌తో చెట్టాపట్టాలేసుకుని తిరుగుతుందనీ, డేటింగ్ చేస్తుందని వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. కార్తిక్‌తో కలిసి ఫ్యామిలీ పార్టీలో శ్రీలీల పాల్గొనడంతో ఈ వార్తలు తెరపైకి వచ్చాయి. అయితే ఈ గాసిప్పులపై శ్రీలీల ఎక్కడా స్పందించలేదు.





# సినిమా ప్రచారంలో హీరోల కొత్త పుంతలు










తెలుగు సినీ నటులు, కథానాయకులు తమ సినిమాను ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లడానికి దొరికిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుంటున్నారు. ఎంత వీలైతే అంత.. ఎన్ని రకాల దారులుంటే అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో నిర్మించినంత మాత్రాన సినిమాలు ఆడేస్తాయనుకోవడం పొరపాటు. ఈ సంక్రాంతికి విడుదలైన 'గేమ్ ఛేంజర్'లో స్టార్స్‌కు కొదవలేదు. నిర్మాణం విషయంలో రాజీపడలేదు. అయినా ప్రేక్షకుడికి నచ్చలేదు. అదే సమయంలో తక్కువ బడ్జెట్‌తో విడుదలైన 'సంక్రాంతికి వస్తున్నాం' కాసుల వర్షం కురిపించింది. సంక్రాంతి సందర్భంగా టెలికాస్ట్ అయిన ప్రతి టీవీ ప్రోగ్రామ్‌లో వీరిదే సందడి. అగ్ర కథానాయకుడు వెంకటేశ్ తన సినీ కెరీర్‌లో ఏ సినిమాకు చేయని రీతిలో ప్రచారం చేశారు. వేదికలపై డ్యాన్సులు వేశారు.. టీమ్‌తో కలిసి క్రికెట్ ఆడారు.. రీల్స్ చేశారు.. దానికి తోడు ప్రేక్షకులను సినిమా ఎంటర్‌టైన్ చేయడంతో బాక్సాఫీస్ వద్ద రూ.300కోట్లు వసూలు చేసింది. అది కూడా తెలుగు మూవీగా వసూళ్లు రాబట్టడం విశేషం. ప్రస్తుతం ఓటీటీలు రాజ్యమేలుతున్న సమయంలో తమ సినిమాను జనాల్లోకి తీసుకెళ్లడానికి యువ కథానాయకులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఏ అవకాశాన్ని వదిలి పెట్టడంలేదు. సినిమా విడుదలయ్యే వరకూ దాని గురించి మాట్లాడుకునేలా చేస్తున్నారు. నాని నిర్మాణ భాగస్వామిగా వస్తున్న చిత్రం 'కోర్ట్'. ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల జరిగిన కార్యక్రమంలో 'కోర్ట్' నచ్చకపోతే నా హిట్ 3 చూడొద్దు' అని స్టేట్‌మెంట్ ఇచ్చారు. కంటెంట్‌పై ఆయనకున్న నమ్మకం అది. 'దిల్‌రుబా' కోసం కిరణ్ అబ్బవరం బైక్‌ను బహుమతిగా ఇచ్చారు. ' నచ్చకపోతే నన్ను చితగ్గొట్టండి' అని నిర్మాత రవి అంటున్నారు. ప్రేక్షకుడిని థియేటర్ వరకూ రప్పించడం కంటే పెద్ద సవాల్ ఏదీ లేదిప్పుడు. అందుకు చిత్ర బృందాలు తమ వంతు ప్రయత్నం చేస్తున్నాయి. అగ్ర కథానాయకులు, దర్శకుల సినిమాలకు ప్రచారం పెద్దగా అవసరం లేదు. అలాగని, వాళ్లు చూస్తూ కూర్చోరు. దర్శకుడు రాజమౌళిని తీసుకుంటే, ఆయన సినిమా మొదలైన దగ్గరి నుంచి విడుదలయ్యే వరకూ నిత్యం వార్తల్లో ఉంటుంది. సాధారణంగా రాజమౌళి సినిమా ప్రారంభానికి ముందు దాని గురించి కాస్త వివరాలు చెబుతారు. ఈసారి మహేశ్‌బాబుతో చేస్తున్న మూవీ మొదలు పెట్టిన తర్వాత ఇప్పటివరకూ ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఇది కూడా రాజమౌళి స్టకరాటజీ అయి ఉండవచ్చు. అల్లు అర్జున్ 'పుష్ప 1'కు చేసిన మిస్టేక్ 'పుష్ప 2' విషయంలో చేయలేదు. చిరంజీవి, బాలకృష్ణ వంటి హీరోలు వేదికలపై సుదీర్ఘ ప్రసంగాలతో అలరిస్తారు. తమిళ హీరోలు సూర్య, కార్తి, విక్రమ్, ధనుష్, శివకార్తికేయన్ తదితరులు తమ సినిమా కోసం ఇక్కడికి వచ్చి సందడి చేస్తారు. ఎప్పుడూ ప్రచారానికి వెళ్లని నయనతార ఇటీవల 'మూకుతీ అమ్మన్ 2' పూజా కార్యక్రమానికి హాజరయ్యారు. ఇలా చెప్పుకొంటూ వెళ్తే, ప్రతి నటుడు తమ సినిమాను ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లాడానికి శ్రమిస్తూనే కనిపిస్తారు.

# నూడుల్స్ తిని కాలం వెళ్లబుచ్చాం

పాత జ్ఞాపకాలు నెమరేసుకున్న దియామిర్జా కెరీర్ బిగినింగ్‌లో సవాళ్లు ఎదుర్కోవడం ఎలాంటి ఆర్టిస్ట్‌కైనా సహజమే. ఇప్పుడు ఎంత పెద్ద స్టార్ అయినా కావచ్చు కెరీర్ బిగినింగ్‌లో ఇబ్బందులు సహజంగానే ఉంటాయి. మోడలింగ్‌లోకి అడుగుపెట్టిన సమయంలో తాను ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నట్లు చెప్పారు నటి దియా మిర్జా. ఆ సమయంలో చేతిలో డబ్బుల్లేక ఇబ్బందిపడ్డానని ఆమె అన్నారు. '2000లో నేను, ప్రియాంకా చోప్రా, లారా దత్తా.. మిస్ ఇండియా పోటీల్లో పాల్గొన్న విషయం అందరికీ తెలిసిందే. ప్రియాంకకు కుటుంబ సభ్యుల నుంచి ఎంతో సపోర్ట్ ఉండేది. మాకు సపోర్ట్ చేయడానికి ఎవరూ ఉండేవారు కాదు. మోడలింగ్‌లో రాణిస్తోన్న కారణంగా అప్పటికే లారా ముంబయిలో ఒక ఇరికింట్లో అద్దెకు ఉండేది. నేను ముంబయి వచ్చినప్పుడు.. ఆమె నాకెంతో సాయంగా నిలిచింది. తన రూమ్‌లో ఉండేందుకు అవకాశం కల్పించింది. చిన్న ఇల్లే అయినప్పటికీ మేమిద్దరం సర్దుకుపోయాం. ఫ్యాషన్ షోల్లో పాల్గొని.. ఖరీదైన దుస్తులు ధరించి నప్పటికీ ఒక్కోసారి చేతిలో చిల్లిగవ్వ ఉండేది కాదు. చాలీచాలని డబ్బుతోనే జీవితాన్ని కొనసాగించాం. కొన్నిసార్లు నూడుల్స్ తిని కడుపు నింపుకున్నాం. అలా చాలా రోజులు గడిపాం. మా పరిస్థితిని తలుచుకొని నవ్వుకునేవాళ్లం. ఖరీదైన దుస్తులు వేసుకున్నా.. తినేది మాత్రం నూడుల్స్ అనుకునేవాళ్లం' అని దియామిర్జా ఆ రోజులను గుర్తు చేసుకున్నారు. 2000 మిస్ ఇండియా పోటీల్లో లారా దత్తా విజేతగా కిరీటాన్ని అందుకోగా.. ఫస్ట్ రన్నరప్‌గా ప్రియాంకా చోప్రా, సెకండ్ రన్నరప్‌గా దియా మిర్జా నిలిచారు. 2001లో విడుదలైన 'రెహ్నా హై తేరే దిల్ మే'తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు దియా మిర్జా. అనంతరం ఆమె బాలీవుడ్‌లో వరుస సినిమాలు చేశారు. 2021లో విడుదలైన 'వైల్డ్ డాగ్' సినిమాలో ఆమె నటించారు.



# బేబమ్మ అటెన్షన్ రాబట్టేలా..!

ఉప్పెన బ్యూటీ కృతి శెట్టి సినిమాల లెక్క ఎలా ఉన్నా ఈమధ్య సోషల్ మీడియాలో ఎక్కువ కనిపిస్తుంది. తెలుగులో ఎంట్రీ ఇవ్వడమే ఒక సూపర్ హిట్ అందుకున్న అమ్మడు ఆ తర్వాత కెరీర్ లో ట్రాక్ తప్పింది. అయినా సరే ఇప్పటికీ తన ప్రయత్నాలు తను చేస్తూ వస్తుంది. ఉప్పెన తర్వాత శ్యామ్ సింగ రాయ్, బంగార్రాజు సినిమాలు మాత్రమే పాజిటివ్ ఫలితాలు ఇవ్వగా ఆ తర్వాత అన్ని సినిమాలు ఫ్లాపులు అందుకున్నాయి. లాస్ట్ ఇయర్ శర్వానంద్ తో చేసిన మనమే సినిమా కూడా డిజప్పాయింట్ చేసింది. ఐతే సినిమాలతోనే కాదు ఫోటో షూట్స్ తో కూడా ఆడియన్స్ ని ఇంప్రెస్ చేయొచ్చు అన్న సీక్రెట్ కనిపెట్టిన కృతి శెట్టి వరుస ఫోటో షూట్స్ చేస్తూ ఫాలోవర్స్ ని ఎట్రాక్ట్ చేస్తుంది. తన మీద అటెన్షన్ ఏర్పడేలా చేస్తున్న బేబమ్మ లేటెస్ట్ గా రెడ్ కలర్ డ్రస్ లో ఫోటో షూట్ చేసింది. ఈ ఫోటో షూట్ లో కృతి శెట్టి రెడ్ డ్రస్ వేసుకున్న దేవకన్యలా ఉంది. ఇంత గొప్ప అందాల భామకు అవకాశాలు లేవంటే ఎలా అనుకోవడం ఫాలోవర్స్ వంతు అయ్యింది. మరొక ఛాన్స్ ఇస్తే మళ్లీ తన టాలెంట్ ఏంటో చూపించేలా ఉంది కృతి శెట్టి. తెలుగులో ఎలాగు అవకాశాలు రావట్లేదని కోలీవుడ్ మీద ఫోకస్ చేసింది కృతి శెట్టి. ప్రస్తుతం అక్కడ జినీ, ఎల్ఐకే సినిమాల్లో నటిస్తుంది అమ్మడు. మరి ఆ సినిమాలతో అయినా కృతి శెట్టికి అక్కడ లక్ ఫేవర్ చేస్తుందో లేదో చూడాలి.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. గడిచిన నాలుగేళ్లలో ఎప్పుడూ లేని స్థాయిలో నీటి వనరులు అధఃపాతాళానికి పడిపోయాయి. గతేడాది ఈ సమయంలో మంచిర్యాల జిల్లాలో 6.26 అడుగుల నీటిమట్టం ఉంటే.. ఇప్పుడు 6.63 మీటర్ల లోతులో ఉన్నాయి. ఆదిలాబాద్ జిల్లాలో గతేడాది 7.40 మీటర్ల నీరు ఉండగా ఈ ఏడాది 8.54 మీటర్లకు చేరాయి. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో గతేడాది 7.13 మీటర్లు ఉండగా.. ప్రస్తుతం 7.35 మీటర్లు, నిర్మల్ జిల్లాలో గతేడాది 7.87 మీటర్ల లోతులో నీరుండగా ఈ ఏడాది 9.07 మీటర్లకు నీటిమట్టం పడిపోయింది. వేసవి ప్రారంభానికి ముందే ఈ పరిస్థితి ఉంటే ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితి మరింత దారుణంగా మారొచ్చని అధికారులు అంటున్నారు. ఆదిలాబాద్ జిల్లా సాత్నాల, నిర్మల్ జిల్లాలో గడ్డెన్న వాగు, కడెం ప్రాజెక్టలతోపాటు మంచిర్యాల శివారు పెద్దపల్లి జిల్లా పరిధిలోకి వచ్చే ఎల్లంపల్లి, ఆసిపాబాద్ జిల్లాలోని కుమ్రం భీం ప్రాజెక్ట్‌లోకి భారీగా నీరు చేరింది. అటు ప్రాజెక్టుల్లో నీరు దగ్గరపడడం, ఇటు చెరువులు ఎండిపోవడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి.

- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పడిపోయిన నీటిమట్టాలు
- ఎండాకాలం ప్రారంభానికి ముందే ఆందోళనకర పరిస్థితి
- గతేడాదితో పోలిస్తే ఈసారి భారీగా పడిపోయిన భూగర్భ జలాలు
- చెరువుల్లో నీరు లేక, బోర్లపై ఆధారపడుతున్న రైతన్నలు
- పంటలకు సరిపడా తడులు అందించలేక సతమతం
- మారుమూల గ్రామాల్లో తాగునీటి ఎద్దడి ■ నీటి కోసం మైళ్ల దూరం నడక..



# అధికారులూ.. మేల్కోండి..! జనాల ఘోష

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో భూగర్భ జలాలు అడుగంటపోయాయి. గడిచిన నాలుగేళ్లలో ఎప్పుడూ లేని స్థాయిలో నీటి వనరులు అధఃపాతాళానికి పడిపోయాయి. గతేడాది ఈ సమయంలో మంచిర్యాల జిల్లాలో 6.26 అడుగుల నీటి మట్టం ఉంటే.. ఇప్పుడు 6.63 మీటర్ల లోతులో ఉన్నాయి. ఆదిలాబాద్ జిల్లాలో గతేడాది 7.40 మీటర్ల నీరు ఉండగా ఈ ఏడాది 8.54 మీటర్లకు చేరాయి. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో గతేడాది 7.13 మీటర్లు ఉండగా.. ప్రస్తుతం 7.35 మీటర్లు, నిర్మల్ జిల్లాలో గతేడాది 7.87 మీటర్ల లోతులో నీరుండగా ఈ ఏడాది 9.07 మీటర్లకు నీటిమట్టం పడిపోయింది. వేసవి ప్రారంభానికి ముందే ఈ పరిస్థితి ఉంటే ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితి మరింత దారుణంగా మారొచ్చని అధికారులు అంటున్నారు. గతంతో పోలిస్తే ఈ ఏడాది జిల్లాలో వర్షాలు సమృద్ధిగానే కురిశాయి. ఆదిలాబాద్ జిల్లా సాత్నాల, నిర్మల్ జిల్లాలో గడ్డెన్న వాగు, కడెం ప్రాజెక్టలతోపాటు మంచిర్యాల శివారు పెద్దపల్లి జిల్లా పరిధిలోకి వచ్చే ఎల్లంపల్లి ప్రాజెక్ట్, ఆసిపాబాద్ జిల్లాలోని కుమ్రం భీం ప్రాజెక్ట్‌లోకి భారీగా నీరు చేరింది. కానీ.. రెండేళ్ల క్రితం మాదిరి వరదల సమయంలో చెరువులను నింపకపోవడం కొంత ఇబ్బందిగా మారింది. అటు ప్రాజెక్టుల్లో నీరు దగ్గరపడడం, ఇటు చెరువులు ఎండిపోవడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి.

**ఐదు మండలాల్లో పాతాళానికి..**

మంచిర్యాల జిల్లాలో ప్రస్తుతం సగటున 6.63 మీటర్ల లోతులో భూగర్భ జలాలు ఉండగా ఐదు మండలాల్లో పరిస్థితి మరీ దారుణంగా మారింది. జైపూర్ మండలంలో 18.19, కోటపల్లిలో 16.59, తాండూర్‌లో 15.12, బెల్లంపల్లిలో 15.03, మందమర్రిలో 12.73 మీటర్ల లోతులో భూగర్భ జలమట్టాలు ఉన్నట్లు భూగర్భ గనుల శాఖ తాజా నివేదిక స్పష్టం చేస్తున్నది. మిగిలిన మండలాల్లో పరిస్థితి కాస్తా మెరుగ్గా ఉంది. గడిచిన రెండేళ్లలో భూగర్భ జలాలు దారుణంగా పడిపోయాయి. 2022 సంవత్సరంలో ఈ సమయానికి 5.96 మీటర్ల లోతులో భూగర్భ జలాలు ఉండగా, 2023లో 5.95 మీటర్లు ఉన్నాయి. 2024లో ఒక్కసారిగా 6.26 మీటర్లకు పడిపోయిన జలమట్టం ప్రస్తుతం 6.63 మీటర్లకు దిగజారింది. మండు వేసవిలో మరింత లోలోతుకు జలమట్టం పడిపోయే అవకాశాలు ఉన్నాయి.

**చివరి ఆయకట్టు రైతులకు నీటి కష్టాలు...**

కడెం చివరి ఆయకట్టుగా ఉన్న మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో సాగు నీటి ఇక్కట్లు మొదలయ్యాయి. దండేపల్లి మండలంలోని ముక్కాసిగూడలో ఇప్పటికే 50 ఎకరాల దాకా వరి పంట నీరు లేక ఎండిపోతున్నది. కడెం డిస్ట్రిబ్యూటరీ కాలువల నీరు జన్నారం మండలంలోని తపాల్‌పూర్ దాకే వస్తున్నది. దండేపల్లి మండలంలోని చాలా గ్రామాలకు ఆ నీరు రావడం లేదు. నిర్మల్ జిల్లా గడ్డెనవాగు ప్రాజెక్ట్ ప్రధాన కాలువ నిర్మాణం ఇంకా పూర్తికాలేదు. కేసీఆర్ సర్కారు రూ.6 కోట్లతో 20 కిలో మీటర్ల మేర కాలువ నిర్మాణం పూర్తి చేయించింది. మరో 8 కిలోమీటర్ల మేర కాలువ నిర్మాణ పనులు పెండింగ్‌లో ఉండడంతో భైంసా, లోకేశ్వరం మండలాల్లోని పొలాలకు నీరు అందని పరిస్థితి నెలకున్నది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే వరి అధికంగా సాగు చేసే జిల్లాలైన మంచిర్యాల, నిర్మల్ జిల్లాల రైతులు అటు ప్రాజెక్టుల నీరు రాక, ఇటు చెరువుల్లో నీరు లేక ఎక్కువగా బోర్లపైనే ఆధారపడుతున్నారు. పదేళ్ల క్రితం ఎలాగైతే బోర్లపై ఆధారపడి సాగు చేశామో ఇప్పుడు అదే పరిస్థితి వచ్చిందని చెప్తున్నారు. బోర్లు లేని రైతులు కొత్తగా బోర్లు వేసేందుకు సిద్ధం అవుతున్నారు. ఈ నేపథ్యంలో భూగర్భంలోనూ నీటిమట్టాలు అడుగంటి పోతుండడం రైతులకు కష్టంగా మారనుంది. గతంలో 100 ఫీట్లకు బోరు పడిన చోట ఇప్పుడు 150 ఫీట్ల నుంచి 200 ఫీట్ల వరకు బోరు వేయాల్సి వస్తుంది. దీంతో రైతులపై అదనపు భారం పడుతున్నది. అదృష్టం బాగుండి బోరు పడితే పర్లేదు.. బోర్ ఫెయిలయ్యిందా రైతులపై అదనపు భారం పడుతుంది.

## అడుగంటిన ఆశలు.. పొట్ట దశలో ఎండుతున్న జొన్న





**ఆసిఫాబాద్, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ఈ యాసంగిలో వేసిన పంటలపై ఇక రైతాంగం ఆశలు వదులుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఎండలు పెరిగి భూగర్భ జలాలు అడుగంటుతుండగా, చెరువులు, బోర్లపై ఆధారపడి వేసుకున్న పంటలు చేతికందకుండా పోయే దుస్థితి వచ్చింది. ఇక కొన్నిచోట్ల బోర్లు, బావుల్లో కొద్దిపాటి నీరున్నా కరెంట్ కోతల వల్ల ప్రయోజనం లేకుండా పోతున్నదని కర్షకలోకం కన్నీరు పెట్టుకుంటున్నది.

**6050 ఎకరాల్లో జొన్న సాగు..**

జిల్లాలో ఈ యాసంగిలో 6050 ఎకరాల్లో జొన్న సాగు చేశారు. ప్రస్తుతం పంట పొట్టదశలో ఉంది. మార్చి నెలాఖరుకల్లా పంట కోత ప్రారంభమవుతుంది. ఈ సమయంలో నీళ్లు సరిపడా అందించాల్సి ఉం టుంది. కానీ భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో పాటు కరెంట్ కోతల వల్ల పంటలకు నీరందించుకోలేని పరిస్థితి వచ్చిందని రైతులు చెబుతున్నారు. వానకాలంలో సరైన దిగుబడి రాక నష్టాల్లో ఉన్న రైతులు ఈ యాసంగిలో కూడా మరింత నష్టం పోయే ప్రమాదమున్నదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే శనగ 4 వేలు, మొక్కజొన్న 800 ఎకరాలు, గోధుమ వెయ్యి ఎకరాల్లో సాగు చేయగా, ఈ పంట లు కూడా చేతికందే పరిస్థితి లేకుండా పోయింది. జాదవ్ బాబు ఈయనది కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని లింగాపూర్ మండల కేంద్రం. తనకున్న రెండెకరాల్లో జొన్న పంట వేశాడు. ఎండలు ముదరడంతో బావిలో నీళ్లు అడుగంటి పోయాయి. పొట్ట దశలో ఉన్న పంటకు నీరందించే పరిస్థితి లేకుండా పోయింది. కష్టనష్టాల కోర్చి పెట్టుబడులు తెచ్చి వేసిన పంట చేతికందకుం డా పోయే దుస్థితి వచ్చింది. ఇగ ఇలాగైతే వ్యవసాయం ఎట్లా చేసుడు.. కుటుంబాన్ని ఎట్లా పోషించుడు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

## తాగునీటికి ఇబ్బందుల్లేకుండా చూడాలి

### కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

**కెరమెరి, మార్చి 12 (ప్రభాత సమాచారం)**
వేసవిలో తాగునీటికీ ఇబ్బందుల్లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. కెరమెరి మండలం ధనోరలోని డబ్ల్యూటీపీని సందర్శించి మిషన్ భగీరథ ఈఈ రాకేశ్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో ప్రతీ గ్రామానికీ భగీరథ నీరందేలా చర్యలు తీసుకోవాలని, ఎకడైనా సమస్యలుంటే వెంటనే స్పందించి పరిష్కరించాలని సూచించారు. ప్రధానంగా గిరిజన ప్రాంతాల్లో తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మిషన్ భగీరథ ఈఈ రాకేశ్ ఉన్నారు.

**'పది' పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలి..**

పదో తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులను అన్ని విధాలా సిద్ధం చేయాలని కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. కెరమెరిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. హెచ్ఎం ప్రకాశ్‌తో మాట్లాడారు. ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు.



# దివ్యాంగుల జీవితాల మెరుగుకు ప్రభుత్వం చేయూత







- దివ్యాంగులను చిన్నచూపు చూడొద్దు
- శరీరానికే వైకల్యం.. మనస్సుకు కాదు
- దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు..
- దివ్యాంగుల కోసం సంక్షేమ పథకాలు..
- దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్, మార్చి 12 (ప్రభాత సమాచారం)

ప్రభుత్వం నూతన పథకాలను ప్రవేశపెట్టి దివ్యాంగుల జీవితాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో సమగ్ర శిక్ష, విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ ద్వారా వారికీ స్వయం సమృద్ధి కల్పించడం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. వీటి ద్వారా దివ్యాంగులు తమ దైనందిన జీవితాన్ని సులభతరం చేసుకోవచ్చన్నారు. భవిత సెంటర్ ద్వారా దివ్యాంగులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. దివ్యాంగులు నిత్యజీవితంలో అధైర్య పడకుండా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలన్నారు. ఆలింకో సంస్థ సహకారంతో జిల్లాలో అర్హులుగా గుర్తించిన 91 మంది దివ్యాంగులకు సుమారు 7 లక్షల 70 వేల రూపాయల విలువగల 133 ఉపకరణాలు వీల్ చైర్లు, శ్రవణ, దృశ్య, తదితర పరికరాలను కలెక్టర్ అందించారు. ఈ ఉపకరణాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని, దివ్యాంగులు నిత్యజీవితంలో అధైర్య పడకుండా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలన్నారు. అనంతరం పలువురు దివ్యాంగులతో మాట్లాడుతూ వారి బాగోగులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వారికి అందజేసిన పరికరాలను సరిగ్గా ఉపయోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డీఈఓ పి. రామారావు పాల్గొన్నారు.

# ఖానాపూర్ మార్కెట్ కమిటీ పాలక మండలి నియామకం

- ఖానాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పడిగేల భూమన్న
- వైస్ చైర్మన్‌గా అబ్దుల్ మజీద్‌ను నియమిస్తూ ఉత్వర్వులు జారీ చేసిన ప్రభుత్వం





ఖానాపూర్, మార్చి 12 (ప్రభాత సమాచారం)

ఖానాపూర్ మార్కెట్ కమిటీని నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారిచేసింది. చైర్మెన్‌గా కడెం మండలం బెల్లల్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పడిగేల భూమన్నను నియమించారు. వైస్ చైర్మన్‌గా ఖానాపూర్‌కు చెందిన అబ్దుల్ మజీద్ ను నియమించారు.వీరితో పాటు మరో 16 మందిని మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నియమించారు. డైరెక్టర్లుగా నియమితులైన వారిలో నాగవత్ పుల్యానాయక్, సోమరెడ్డి నారాయణ రెడ్డి, గంగాధర్, సాగి అశోక్ రావు, దండుగుల యాదగిరి,తోకల మహేందర్,ఊరే జలజ, అద్వాలా చిన్న రాజన్న, లక్కవత్తుల నారాయణ, తొడసం విట్టల్,గంప దయాకర్, కట్కమ్ శేఖరయ్యతో పాటు మండల ప్యాక్ చైర్మన్, జిల్లా మార్కెటింగ్ అధికారి,వ్యసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, ఖానాపూర్ మున్సిపల్ ప్రత్యేక అధికారి సభ్యులుగా ఉన్నారు. ఖానాపూర్ నూతన మార్కెట్ కమిటీ ఛైర్మన్ నియమితులైన పడిగేల భూమన్నను మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుకు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల అభ్యున్నతి కోసం కృషి చేస్తానన్నారు.

విలేకరులు కావలెను

ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరు కావలెను.

ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి

9440977660, 9110718194

PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# పశుసంపదను పరిరక్షించాలి

దేశవాళీ ఆవుల సంరక్షణకు మద్దతు ఇవ్వాలని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడును కలిసిన క్లీమామ్ గోశాల వ్యవస్థాపకురాలు అల్లోల దివ్యారెడ్డి




నిర్మల్, మార్చి 12 (ప్రభాత సమాచారం)

దేశీయ పశుసంపదను పరిరక్షించి భవిష్యత్ తరాలకు అందించాలని క్లీమామ్ గోశాల వ్యవస్థాపకురాలు, సేవ్ దేశీ కౌస్ క్యాంపెయినర్ అల్లోల దివ్యారెడ్డి కోరారు. బుధవారం తిరుపతిలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడును కలిశారు. క్రాస్ బ్రీడింగ్‌తో దేశంలో అంతరించిపోయే దశకు చేరిన దేశవాళీ ఆవుల సంరక్షణకు చేస్తున్న క్యాంపెయినింగ్‌కు మద్దతు ఇవ్వాలని ఆమె కోరారు. దేశవాళీ ఆవుల సంరక్షణకు చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా దేశవాళీ ఆవుల సంరక్షణకు చేస్తున్న మంచి కార్యక్రమానికి మద్దతు ఉంటుందని బీఆర్ నాయుడు పేర్కొన్నట్లు అల్లోల దివ్యారెడ్డి తెలిపారు.

## ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

### మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్



బెల్లంపల్లి, మార్చి 12 (ప్రభాత సమాచారం)

ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అనారోగ్య సమస్యలతో వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం బెల్లంపల్లి 100 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, ల్యాబ్, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా మెదులుతూ మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు. వేసవికాలంలో వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఆసుపత్రిలోని రోగులకు పౌష్టికాహారం సకాలంలో అందిం చాలని, సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలు, వార్డులు పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చర్యలు చేపట్టాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ బాధ్యతా యుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, ఆహారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తహసిల్దారు, కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. డివిజన్ స్థాయిలో నెలకొన్న సమ స్యలపై వచ్చే దరఖాస్తులను నిర్ణీత సమయంలోగా నిబంధ నల మేరకు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాల న్నారు. అనంతరం ఆర్డీవో హరికృష్ణ, మండల తహసీల్దార్ జ్యోత్స్న, డీఏవో కృష్ణలతో కలిసి బెల్లంపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఏర్పాటుకు పలు స్థలాలను పరిశీలించారు.

## ఆదర్శక్రీడా క్రీడాపాఠశాలలో ప్రవేశానికి ఎంపిక పోటీలు



ఆసిఫాబాద్, మార్చి 12 (ప్రభాత సమాచారం)

ఉమ్మడి జిల్లా గిరిజన ఆదర్శక్రీడా పాఠశాలలో ప్రవేశానికి జిల్లా కేంద్రంలోని గిరిజన క్రీడాపాఠశాలలో బుధవారం ఎంపిక పోటీలు నిర్వహిం చినట్లు డీటీడీవో రమాదేవి తెలిపారు. ఐదో తరగతిలో 40 సీట్లకు 60 మంది, 6 నుంచి 9వ తరగతి వరకు బ్యాక్ లాగ్ సీట్లు కోసం 80 మంది హాజరయ్యారని పేర్కొన్నారు. ప్రతిభ చూపిన 40 మంది బాలికలను ఎంపిక చేస్తామన్నారు. తిర్యాణి గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న పీడీ లక్ష్మణ్ ఇటీవల బాడీబిల్డింగ్ పోటీల్లో మిస్టర్ ఆదిలాబాద్ టైటిల్ని సొంతం చేసుకోవడంతో డీఎస్పీ మీనారెడ్డి, ఏసీఎంవో ఉద్దవ్, డీటీడీవో రమాదేవి శాలువాతో ఆయనను సత్కరించారు. కోచ్‌లు విద్యాసాగర్, అరవింద్, తిరుమల్, మధుసూదన్, సంగీత, వెంకటేశ్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెండ్లికి.. ఊరంతా ఒక్కటయ్యారు

సిరికొండ, మార్చి 12 (ప్రభాత సమాచారం)

పేదింటి ఆడపడుచు పెండ్లికి గ్రామస్తులంతా అండగా నిలిచారు. ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని కోసుపటేల్గూడలో జరిగింది. గ్రామానికి చెందిన ఓ యువతికి ఇటీవలే వివాహం నిశ్చ యం అయింది. అయితే ఆమె కుటుంబం ఖర్చులు భరించలేని పరిస్థితి ఉండటంతో గ్రామంలోని 40 కుటుంబాల ఆడపడుచులు అందరూ కలిసి తోచినంత పోగేసి రూ.20వేలు ఆర్థిక సాయం చేశారు. ఇలా ఆడబిడ్డ పెండ్లి కోసం అంతా ఒక్కటై తమ ఐక్యతతో పాటు మానవత్వాన్ని చాటారు. అయితే ఆదివాసీ గ్రామాల్లో వివాహ సమ యంలో ఎలాంటి కట్నకానుకల సాంప్రదాయం లేకపోవడం విశేషం.